నిజం మా నైజం...!

RNI NO:TELTEL/2022/81794

# వాస్తవ తెలంగాణ

VASTHAVA TELANGANA DAILY

తెలుగు దినపత్రిక

PUBLISHED FROM: TELANGANA & ANDHRAPRADESH

www.vasthavatelangana.com

ఎడిటర్ : చింతల రామకృష్ణ | సంపుటి: 12 సంచిక: 106 గురువారం, 12 సెప్టెంబర్ 2024 పేజీలు - 6 వెల : 3/-




# ఆక్రమించిన చెరువులను అప్పజెప్పండి..

## రేవంత్‌రెడ్డి



**వాస్తవ తెలంగాణ** న్యూస్ : దుర్మార్గులు ఆక్రమించిన చెరువుల వల్లనే ఇవాళ వరదలు వస్తున్నాయి.. అందుకే హైడ్రాను ప్రారంభించామని సీఎం రేవంత్ రెడ్డి స్పష్టం చేశారు. నాలాల ఆక్రమణలతో ఉప్పెనలా వరదలు వస్తున్నాయి. దీంతో పేదల ఇళ్లు మునుగుతున్నాయి. చెరువులను ఆక్రమణల నుంచి విడిపించేందుకే కట్టుబడి ఉన్నానని సీఎం స్పష్టం చేశారు. ఆక్రమించిన వాళ్లలో ఎంత గొప్ప వాళ్లు ఉన్నా వాళ్లు చెరువులను వదలక తప్పదని హెచ్చరించారు. ఆక్రమించిన చెరువులను మీరే వదలండి, గౌరవంగా పక్కకు తప్పుకొని నీటి పారుదల శాఖకు అప్పజెప్పండి. లేకపోతే ఉన్నపళంగా నేలమట్టం చేస్తామని సీఎం రేవంత్ రెడ్డి స్ట్రాంగ్ వార్నింగ్ ఇచ్చారు. తెలంగాణ పోలీసు అకాడమీలో కొత్తగా ఏర్పాటు చేసిన క్రీడా భవనాన్ని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన అందులోని ఇండోర్ స్టేడియంలో కాసేపు షటిల్ ఆడారు. అనంతరం ఏర్పాటు చేసిన సభలో ఆయన పాల్గొని, ఈ వ్యాఖ్యలు చేశారు. అంతేకాదు ఆక్రమణలు తొలగించి మూసీ రివర్ ఫ్రంట్ అభివృద్ధి చేస్తామని సీఎం తెలిపారు. మూసీ పరివాహక ప్రాంతంలోని పేదల ఆక్రమణలు ఉన్నాయి. వారి పట్ల ప్రభుత్వం మానవతా ధోరణితో వ్యవహరిస్తుందన్నారు. మూసీ వెంట ఉన్న 11 వేల మంది బాధితులకు డబుల్ బెడ్‌రూం ఇళ్లు కట్టించి ఇస్తామని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రకటించారు.

# తెలుగు రాష్ట్రాలకు పొంచివున్న మరో ముంపు..!



తెలుగు రాష్ట్రాలకు మరో ముప్పు పొంచి ఉందా అంటే వాతావరణ శాఖ అవుననే అంటోంది. గురువారం బంగాళాఖాతంలో మరో అల్పపీడనం ఏర్పడే అవకాశం ఉందని వెల్లడించింది. దీంతో ఏపీ వ్యాప్తంగా తేలికపాటి నుంచి మోస్తరు వర్షాలు కురిసే అవకాశముందని ప్రకటించింది. కోస్తాంధ్ర, ఉత్తరాంధ్రలో భారీ వర్షాలు కురిసే అవకాశం ఉందని వాతావరణ కేంద్రం తెలిపింది.బంగాళాఖాతంలో ఏర్పడిన వాయుగుండం ఉత్తర ఛత్తీస్‌గఢ్‌పై బలంగా ఉంది. దీని కారణంగా ఛత్తీస్‌గఢ్‌పైతో పాటుగా ఒడిస్సా రాష్ట్రంలోనూ భారీ వర్షాలు కురుస్తున్నాయి. వాయుగుండం కారణంగా గురువారం ఆంధ్రప్రదేశ్, తెలంగాణ రాష్ట్రాల్లో మోస్తరు నుంచి భారీ వర్షాలు కురిసే అవకాశం ఉందని ఐఎండీ తెలిపింది. పలు జిల్లాల్లో వర్షాలు కురుస్తాయని అంచనా వేసింది.ఇప్పటికే, ఇవాళ ఏపీలోని శ్రీకాకుళం, విజయనగరం, పార్వతీపురం, మన్యం, అల్లూరి, అనకాపల్లి, అన్నమయ్య, చిత్తూరు జిల్లాలో తేలికపాటి నుంచి మోస్తారు వర్షాలు పడుతున్నాయని ఏపీ విపత్తుల నిర్వహణ సంస్థ తెలిపింది

# సీఎం రేవంత్ రెడ్డిని కలిసిన ఏపీ డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్



**వాస్తవ తెలంగాణ** న్యూస్ : తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డిని ఏపీ డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ మర్యాదపూర్వకంగా కలిశారు. హైదరాబాద్ జూబ్లీహిల్స్‌లోని రేవంత్ రెడ్డి నివాసానికి వెళ్లిన పవన్ కల్యాణ్ సీఎంతో సమావేశమయ్యారు. తెలంగాణ వరద బాధితుల కోసం పవన్ కోటి రూపాయల చెక్‌ను రేవంత్‌కు అందించారు. తెలంగాణ సీఎం ప్రత్యేక నిధికి ఈ విరాళాన్ని ప్రకటించిన పవన్ కల్యాణ్ బుధవారం సీఎంను కలిసి చెక్ ను అందజేశారు. ఈ సందర్భంగా రెండు తెలుగు రాష్ట్రాల్లో వరద సహాయక చర్యలపై సీఎం రేవంత్ రెడ్డి, ఏపీ డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ మధ్య మధ్య మాటామంతీ జరిగింది. ఈ సందర్భంగా పవన్ కల్యాణ్ ను సీఎం రేవంత్ రెడ్డి అభినందించారు.కాగా.. ఇటీవల కురిసిన భారీ వర్షాలకు ఇటు తెలంగాణ.. అటు ఆంధ్రప్రదేశ్ రెండు ప్రాంతాల్లోనూ వరద బీభత్సం సృష్టించింది. ముఖ్యంగా మహబూబాబాద్ తోపాటు ఖమ్మం.. విజయవాడ నగరాల్లో వరద బీభత్సం సృష్టించింది. ఖమ్మంలో మున్నేరు, విజయవాడలో బుడమేరు బీభత్సం సృష్టించాయి.. విజయవాడలో కొన్ని కాలనీలు నీటమునిగాయి.. లక్షలాది మంది ప్రభావితమయ్యారు.. చాలా మందిని రెస్క్యూ చేసి కాపాడారు. భారీ వర్షాలు, వరదలకు తెలంగాణలో 33 మంది మరణించగా.. ఆంధ్రప్రదేశ్ లో 46 మంది మృతి చెందినట్లు ప్రభుత్వాలు వెల్లడించాయి.

# ప్రధాని మోదీ కేబినెట్ కీలక నిర్ణయం



**వాస్తవ తెలంగాణ** న్యూస్ : ప్రధాని నరేంద్ర మోదీ నేతృత్వంలో జరిగిన కేంద్ర మంత్రివర్గ సమావేశం సంచలన నిర్ణయం తీసుకుంది. బుధవారం(సెప్టెంబర్) సాయంత్రం 5 గంటలకు మంత్రివర్గ సమావేశం జరిగింది. ఈ సమావేశంలో 70 ఏళ్లు పైబడిన వారిని ఆయుష్మాన్ భారత్‌లో చేర్చాలనే ప్రతిపాదనకు కేబినెట్ ఆమోదముద్ర వేసింది. లోక్‌సభ ఎన్నికలకు ముందు బీజేపీ తన మేనిఫెస్టోలో ఈ హామీని చేర్చింది. ఈ హామీ మేరకు కేబినెట్‌లో ఈ ప్రతిపాదన తీసుకువచ్చారు. ధనిక, పేద అనే భేదం ఉండదు, ప్రతి ఒక్కరూ దాని పరిధిలోకి తీసుకురానున్నారు. ప్రస్తుతం ఆయుష్మాన్ భారత్ పథకం కింద అర్హులైన కుటుంబాలు ఏటా రూ.5 లక్షల వరకు ఉచితంగా చికిత్స పొందుతున్నాయి. ఇంతకుముందు, పార్లమెంటులో రాష్ట్రపతి ద్రౌపది ముర్ము ప్రసంగం సందర్భంగా, 70 ఏళ్లు అంతకంటే ఎక్కువ వయస్సు ఉన్నవారికి కూడా ఆయుష్మాన్ భారత్ సౌకర్యాలను పొందుతారని పేర్కొన్నారు. ప్రస్తుతం 55 లక్షల మంది అభ్యర్థులకు ఆయుష్మాన్ భారత్ ఉచిత సేవలు అందిస్తున్నారు. జాతీయ ఆరోగ్య విధానం కింద కేంద్ర ప్రభుత్వం 2017లో ఈ పథకాన్ని ప్రారంభించింది. అయితే, పశ్చిమ బెంగాల్‌తో సహా అనేక రాష్ట్రాలు ఈ పథకాన్ని ఆమోదించడానికి నిరాకరించాయి. రాష్ట్రంలో తమ సొంత పథకాలను అమలు చేస్తున్నాయి. ఈ పథకం కింద, దేశవ్యాప్తంగా గుర్తించిన ప్రభుత్వ, ప్రైవేట్ ఆసుపత్రులలో చికిత్స అందించడం జరుగుతుంది. ఈ పథకం కింద అడ్మిషన్‌కు 10 రోజుల ముందు తర్వాత వైద్య ఖర్చులు చెల్లించే నిబంధన కూడా ఉంది.

# తెలంగాణ 'టెట్' వివరాల సవరణకు మరో అవకాశం.




హైదరాబాద్, సెప్టెంబర్ 11: టీచర్ ఎలిజిబిలిటీ టెస్ట్ (టెట్)లో వచ్చిన మార్కుల వివరాలు నమోదు చేయడంలో తప్పులు దొర్లిన వారికి తెలంగాణ విద్యాశాఖ మరో అవకాశం ఇచ్చింది. మార్కులు, హాల్‌టికెట్, సబ్జెక్ట్ ఎంట్రీ వంటి పలు వివరాలను ఆన్‌లైన్‌లో నమోదు చేయడంలో దొర్లిన తప్పుల సవరణకు పాఠశాల విద్యాశాఖ అవకాశం ఇవ్వనుంది. డీఎస్సీ తుది కీ విడుదలైన నేపథ్యంలో పదుల సంఖ్యలో అభ్యర్థులు టెట్ వివరాల నమోదులో తప్పులు దొర్లాలయని, వాటిని సవరించాలని పాఠశాల విద్యాశాఖ డైరెక్టర్ కార్యాలయానికి తరలివస్తున్నారు. ఈ నేపథ్యంలో అవి సవరించకుండా డీఎస్సీ జనరల్ ర్యాంకు లిస్ట్ (జీఆర్ఎల్) ఇస్తే సమస్యలు ఎదురవుతాయని అధికారులు భావించారు. దీంతో తప్పులను సరిచేసుకునేందుకు అవకాశం ఇవ్వాలని నిర్ణయం తీసుకున్నట్లు తెలుస్తోంది. మొత్తం రెండు రోజులపాటు సవరణలకు అవకాశం ఇవ్వనున్నారు. ఈ మేరకు టెట్‌అభ్యర్థుల ఫోన్లకు వ్యక్తిగతంగా కూడా మెసేజ్‌లను పంపనున్నారు. ఇందుకు సంబంధించి నేడో రేపో సవరణలకు అవకాశం ఇస్తూ అధికారిక ప్రకటన వెలువడనుంది. కాగా తెలంగాణ టెట్ 2024 ఫలితాలు జూన్ 12 విడుదలైన సంగతి తెలిసిందే. మే 20 నుంచి జూన్ 2 వరకు జరిగిన ఈ పరీక్షలకు పేపర్-1కు 85,996 మంది, పేపర్-2కు 1,50,491మంది హాజరయ్యారు. పలితాల్లో పేపర్-1లో 57,725 మంది అభ్యర్థులు, పేపర్-2లో 51,443 మంది అభ్యర్థులు అర్హత సాధించారు. డీఎస్సీలో వచ్చిన మార్కులకు టెట్ మార్కులను కలిపి తుది ఫలితాలను ప్రకటిస్తారు. అయితే తాజాగా డీఎస్సీ తుది వెలువడిన సంగతి తెలిసిందే.మరో వారంలో డీఎస్సీ ఫలితాలు కూడా వెల్లడి కానున్నాయి. ఈ క్రమంలో డీఎస్సీ మార్కులకు టెట్ మార్కులను కలిపి జనరల్ ర్యాంకింగ్ లిస్ట్‌ను విడుదల చేస్తే.. ఆ తర్వాత టెట్ వివరాల ఎంట్రీలో దొర్లిన తప్పులను సవరించే అవకాశం ఉండదు. దీంతో తప్పుల సవరణకు మరో అవకాశం ఇచ్చేందుకు పాఠశాల విద్యాశాఖ సమాయత్తం అవుతుంది. ఆ తర్వాత 1:3 నిష్పత్తిలో మెరిట్ లిస్టు ప్రకటించి, వారందరికీ ధ్రువపత్రాల పరిశీలన జరుపుతారు.

# వినాయకుని మండపాల్లో ప్రత్యేక పూజలు నిర్వహించిన పరమేశ్వర్ రెడ్డి




**– అన్నదాన కార్యక్రమంలో పాల్గొన్న ఎంపీ ఆర్**

ఉప్పల్, సెప్టెంబర్ 11( **వాస్తవ తెలంగాణ** ):ఉప్పల్ నియోజకవర్గం ఉప్పల్ డివిజన్ లోని వినాయక నవరాత్రి ఉత్సవాల సందర్భంగా ఉప్పల్ గణేష్ ఉత్సవ సమితి ఆధ్వర్యంలో గాంధీ బొమ్మ దగ్గర న్యూ భారత్ నగర్ వెల్ఫేర్ అసోసియేషన్ అద్వర్యం లో సీడి వెంకట్ అద్వర్యం లో ఓల్డ్ భారత్ నగర్ లో గాజుల గౌరేష్ ఏర్పాటు చేసిన గణేష్ మండపాన్ని సందర్శించి ఉత్సవ కమిటీ సభ్యులతో కలిసి ఉప్పల్ నియోజకవర్గ ఇంచార్జి మందముల పరమేశ్వర్ రెడ్డి ప్రత్యేక పూజలు నిర్వహించి అన్నదాన కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా పరమేశ్వర్ రెడ్డి మాట్లాడుతూ గణేష్ నవరాత్రి ఉత్సవాలు ప్రశాంత వాతావరణంలో నిర్వహించుకోవాలని ప్రజలకు విజ్ఞప్తి చేశారు. విగ్నేశ్వరుడు ఆశీస్సులు అందరిపై ఉండాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో లింగంపల్లి రామకృష్ణ, న్యూ భారత్ నగర్ వెల్ఫేర్ అసోసియేషన్ ప్రతినిధులు ఓల్డ్ భరత్ నగర్ కాలనీవాసులు పాల్గొన్నారు.

# గణనాథుల మండపాలను సందర్శించి ప్రత్యేక పూజలు నిర్వహించిన ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి




**– పాల్గొన్న స్థానిక కార్పొరేటర్ జేరిపోతుల ప్రభుదాస్, మాజీ కార్పొరేటర్ గుండారపు శ్రీనివాస్ రెడ్డి**

కాప్రా , సెప్టెంబర్ 11( **వాస్తవ తెలంగాణ** ):వినాయక చవితి ఉత్సవాల సందర్భంగా మీర్పేట్ హెచ్ బి కాలనీ డివిజన్ ఇంద్రనగర్ శివాలయంలో, తిరుమలనగర్ కాలనీ సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన గణనాథుల మండపాలను ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి సందర్శించి స్థానిక కార్పొరేటర్ జేరిపోతుల ప్రభుదాస్, మాజీ కార్పొరేటర్ గుండారపు శ్రీనివాస్ రెడ్డి లతో కలిసి ప్రత్యేక పూజలు నిర్వహించారు. పూజా కార్యక్రమ అనంతరం ఎమ్మెల్యే అన్నదానం ప్రారంభించారు. అనంతరం సంక్షేమ సంఘం ప్రతినిధులు, ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి , కార్పొరేటర్ ప్రభుదాస్ లను ముఖ్య అతిథులను శాలువాలతో సత్కరించి గౌరవించుకున్నారు. ఈ కార్యక్రమంలో సంక్షేమ సంఘం ప్రతినిధులు మల్లేష్ గౌడ్, అమరేంద్ర బాబు, నాయకులు జంపాల్ రెడ్డి, పూస రమేష్, మహేష్, అమర్ నాథ్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# నూతన టీపీసీసీ చీఫ్ మహేష్ కుమార్ గౌడ్ కు శుభాకాంక్షలు తెలిపిన శ్రవణ్ కుమార్ గౌడ్




కాప్రా, సెప్టెంబర్ 11( **వాస్తవ తెలంగాణ** ): నూతన టీపీసీసీ అధ్యక్షులుగా నియమితులైన బొమ్మ మహేష్ కుమార్ గౌడ్ ను ఉప్పల్ నియోజకవర్గం నాలుగవ డివిజన్ సీనియర్ కాంగ్రెస్ నాయకులు పి శ్రవణ్ కుమార్ గౌడ్ మర్యాద పూర్వకంగా కలిసి ఘనంగా సత్కరించి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా శ్రవణ్ కుమార్ గౌడ్ మాట్లాడుతూ మహేష్ కుమార్ గౌడ్ నాయకత్వంలో కాంగ్రెస్ పార్టీ బలోపేతం అవుతుందని ఆశాభావం వ్యక్తం చేశారు.ఎన్ఎస్ యూఐ లో చురుకైన కార్యకర్తగా, కాంగ్రెస్ పార్టీకి అంకితభావంతో పనిచేసిన మహేష్ కుమార్ గౌడ్ యూత్ కాంగ్రెస్, పిసిసి లోను ఎన్నో పదవులను చేపట్టి పార్టీ పటిష్టత కోసం కృషి చేశారని అన్నారు. కాంగ్రెస్ పార్టీ కష్టకాలంలో ఉన్నప్పుడు అప్పటి ప్రభుత్వం చేపట్టిన ప్రజా వ్యతిరేక విధానాలకు వ్యతిరేకంగా ఎన్నో ఉద్యమాలు చేపట్టి అప్పటి పిసిసి అధ్యక్షుడు, ప్రస్తుత ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలో విజయవంతంగా పనిచేసి పార్టీని అధికారంలోకి తీసుకురావడానికి విశేషమైన సేవలు అందించారని శ్రవణ్ కుమార్ గౌడ్ కొనియాడారు. అతి చిన్న వయసులో పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ గా, పిసిసి అధ్యక్షునిగా, ఎమ్మెల్సీగా పదవులను చేపట్టిన మహేష్ కుమార్ గౌడ్ భవిష్యత్తులో మరెన్నో పదవులు చేపట్టాలని ఆకాంక్షించారు.

# కార్మిక నాయకుడు ఆకుల శ్రీనివాస్ జన సమితిలో చేరిక




**–కండవా కప్పి పార్టీలోకి ఆహ్వానించిన కోదండరాం**

హైదరాబాద్, సెప్టెంబర్ 11( **వాస్తవ తెలంగాణ** ):కార్మికుల పక్షాన, కార్మికుల హక్కుల కోసం పనిచేయడానికి తెలంగాణ జన సమితి సిద్ధంగా ఉందని ఆ పార్టీ వ్యవస్థాపక అధ్యక్షుడు శాసనమండలి సభ్యుడు ప్రొఫెసర్ కోదండరాం వెల్లడించారు. ప్రముఖ కార్మిక నాయకుడు తెలంగాణ ఉద్యమకారుడు ఆకుల శ్రీనివాస్ తెలంగాణ జన సమితిలో చేరిన సందర్భంగా ఆయనను పార్టీలోకి ఆహ్వానించారు. గ్రేటర్ హైదరాబాద్ తెలంగాణ జన సమితి అధ్యక్షుడు ఎం నరసయ్య అధ్యక్షతన జరిగిన ఈ సభలో కోదండరాం మాట్లాడుతూ మన గోడు వినిపించుకునే ప్రభుత్వం ఉన్నందున సమస్యలు పరిష్కరించుకోవడానికి ఒక తోవా దొరికిందని అన్నారు. జిహెచ్ఎంసిలో అవుట్సోర్సింగ్ ఉద్యోగస్తుల సమస్యల పరిష్కారం కోసం తప్పకుండా కృషి చేస్తామని ఆయన వెల్లడించారు. రానున్న కాలంలో జన సమితిలో కి మరిన్ని చేరికలు జరగ నున్నాయని కోదండరాం ఈ సందర్భంగా వెల్లడించారు. జన సమితి పార్టీలో చేరిన ఆకుల శ్రీనివాస్ మాట్లాడుతూ 2013 నుంచి కోదండరాం తో కలిసి పనిచేస్తున్నాను. కార్మికుల హక్కుల కోసం మరింత పనిచేయడం కోసం తెలంగాణ జన సమితిలో చేరుతున్నట్లు ప్రకటించారు. ఆకుల శ్రీనివాస్ తో పాటు జిహెచ్ఎంసి అవుట్సోర్సింగ్ ఉద్యోగస్తుల సంఘం నాయకులు జహీర్, యాకయ్య, జగదీష్, శివ, అనిత, మీనా, తదితరుల ఆధ్వర్యంలో సుమారు 200 మంది తెలంగాణ జన సమితి చేరారు. ఈ కార్యక్రమంలో జనసమితి నాయకులు పల్లె వినయ్, బైరి రమేష్, లక్ష్మారెడ్డి, రామచందర్, జశ్వంత్, సలీం పాషా, అరుణ్ కుమార్, జైపాల్ రెడ్డి, సురేష్, లక్ష్మణ్, పుష్పలీల, తదితరులు పాల్గొన్నారు

# గణనాథునికి ప్రత్యేక పూజలు నిర్వహించిన కార్పొరేటర్ కక్కిరేణి చేతన హరీష్




హబ్సిగూడ, సెప్టెంబర్ 11 ( **వాస్తవ తెలంగాణ** ): హబ్సిగూడ డివిజన్ కార్పొరేటర్ కక్కిరేణి చేతన హరీష్ డివిజన్ లోని మధుర నగర్ లో ఏబీవీపీ రాష్ట్ర నాయకులు కార్తీక్ యాదవ్ ఏర్పాటు చేసిన గణనాథని దర్శించుకుని ప్రత్యేక పూజలు చేశారు అనంతరం అన్నదాన కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా కార్పొరేటర్ కక్కిరేణి చేతన హరీష్ మాట్లాడుతూ నవరాత్రి ఉత్సవాలను భక్తిశ్రద్ధలతో నిర్వహించుకోవాలని సూచించారు. గణనాథుని ఆశీస్సులు అందరిపై ఉండాలని పూజించినట్లు పేర్కొన్నారు. ఈ సందర్భంగా మండప నిర్వాహకులు కార్పొరేటర్ ను ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో డివిజన్ ప్రధాన కార్యదర్శి చెల్లోజు ఎల్లాచారి, దారం వెంకటేష్ గుప్తా, మట్ట అరవింద్ గౌడ్, శ్రీనివాస్, స్థానికులు రాములుయాదవ్,జ్యోతి, మీన,జశ్వంత్, తదితరులు

# వినాయకుడి మండపాలల్లో ప్రత్యేక పూజలు చేసిన కార్పొరేటర్ బన్నాల గీత ప్రవీణ్





చిలుకానగర్, సెప్టెంబర్ 11( **వాస్తవ తెలంగాణ** ): చిల్కానగర్, ఉప్పల్ డివిజన్ల పరిధిలోని టీచర్స్ కాలనీ, బీరప్ప గడ్డ, సాయిరాం నగర్, చిల్కానగర్ గుట్ట , ఉప్పల్ భరత్ నగర్ లోనీ కడిగి శేఖర్ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన వినాయకుడి మండపం సుభాష్ గౌడ్ సాయిరాం నగర్ వివిధ బస్తీల లో ని, కాలనీలలో ఏర్పాటు చేసిన గణేశుడి మండపాలను కార్పొరేటర్ జిహెచ్ఎంసి స్టాండింగ్ కమిటీ మెంబర్ బన్నాల గీత ప్రవీణ్ ముదిరాజ్ సందర్శించి ప్రత్యేక పూజలు పాల్గొన్నారు . ఈ సందర్భంగా విగ్నేశ్వరుడికి బన్నాల గీత ప్రవీణ్ ప్రత్యేక పూజలు నిర్వహించారు, విగ్నేశ్వరుడి ఆశీస్సులతో ప్రజలంతా సుఖ సంతోషాలతో ఉండాలని ఆకాంక్షించారు. అనంతరం మండపాల వద్ద నిర్వహించిన అన్నదాన కార్యక్రమాల్లో బన్నాల గీతా ప్రవీణ్ పాల్గొని భక్తులకు వడ్డించారు. ఈ కార్యక్రమంలో టిఆర్ఎస్ నూ పార్టీ సీనియర్ నాయకులు కొండల్ రెడ్డి కోకొండ జగన్, బాణాల నారాయణరెడ్డి, , ముద్దం శ్రీనివాస్ యాదవ్,బలు రామాంజనేయులు, శ్యామ్, సాయిబాబా ( బంటి )మరియు కాలనీ అసోసియేషన్ సభ్యులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# ఉప్పల్ ప్రెస్ క్లబ్ ఆధ్వర్యంలో అన్నదాన కార్యక్రమం




ఉప్పల్, సెప్టెంబర్ 11( **వాస్తవ తెలంగాణ** ): ఉప్పల్ ప్రెస్ క్లబ్ లో వినాయక చవితి సందర్భంగా నిర్వహించిన అన్నదాన కార్యక్రమంలో మల్కాజిగిరి ఏసిపి ఎస్ చక్రపాణి, సిఐ ఎలక్షన్ రెడ్డి, ట్రాఫిక్ సిఐ లక్ష్మీ మాధవి, సూర్య నాయక్, ఉప్పల్ ఎక్సైజ్ సీఐ ఓంకార్, చిలుకా నగర్ కార్పొరేటర్ బన్నాల గీతా ప్రవీణ్ ముదిరాజ్ టీయూడబ్ల్యూజే ఐజేయు మేడ్చల్ జిల్లా అధ్యక్షుడు బాలరాజు, రాష్ట్ర నాయకులు వెంకట్ రెడ్డి, మల్కయ్య ఉప్పల్ జర్నలిస్టు ప్రతినిధులు వివిధ శాఖల అధికారులు పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు .

# విమాన ప్రయాణికులకు బంపర్ ఆఫర్




దేశంలో పండగల సందడి మొదలైంది. ఇప్పటికే వినాయకచవితి వేడుకలు ఘనంగా జరుగుతున్నాయి. దసరా, దీపావళి కూడా త్వరలో రానున్నాయి. దూర ప్రాంతాలలో స్థిరపడిన వారు తమ సొంతూళ్లకు తిరిగి రానున్నారు. తల్లిదండ్రులు, బంధువులు, స్నేహితులతో కలిసి పండగలను జరుపుకోవడానికి సిద్ధమవుతున్నారు. దూరప్రాంతాల నుంచి రావడానికి విమాన ప్రయాణం చాలా ఉపయోగంగా ఉంటుంది. తక్కువ సమయంలో గమ్యస్థానాలకు చేరుకునే వీలుంటుంది. ఈ నేపథ్యంలో విమాన టిక్కెట్ల బుక్కింగ్ లు కూడా జోరుగా జరుగుతున్నాయి. ప్రముఖ విమానయాన సంస్థ ఇండిగో ప్రయాణికుల కోసం యాడ్ ఆన్స్ ఫియస్టా అనే ప్లాన్‌ను ప్రవేశపెట్టింది. పండగల నేపథ్యంలో ఇండిగో సంస్థ యాడ్ ఆన్స్ ఫియస్టా అనే ప్యాకేజీ ప్రకటించింది. దీని ద్వారా ప్రయాణికులు నెల రోజుల పాటు ఎంపిక చేసుకున్న ట్రావెల్ యాడ్ ఆన్‌లపై 20 శాతం తగ్గింపు పొందవచ్చు. పండుగలు, సెలవుల కోసం ఇంటికి వెళ్లే వ్యక్తులతో విమానయాన సంస్థలు సాధారణ రోజుల కంటే రద్దీగా ఉంటాయి. వారికి మెరుగైన సేవలు అందించాలన్న ఉద్దేశంతో ఈ ప్యాకేజీని అమలు చేస్తున్నారు. సెప్టెంబర్ 30వ తేదీ వరకూ విమానయాన సంస్థ వెబ్‌సైట్, మొబైల్ యాప్ ద్వారా బుకింగ్‌లు చేసుకుని ప్రయాణికులు ఈ ఆఫర్లను పొందవచ్చు. అదనపు బ్యాగేజీ, సీటు ఎంపిక, చెక్ ఇన్ లో ప్రాధాన్యత, భోజనం వంటి అనేక సేవలకు వర్తిస్తుంది.

## ప్రత్యేక పూజా కార్యక్రమాల్లో పాల్గొన్న తెలుగుదేశం పార్టీ నాయకులు



చిలుకానగర్, సెప్టెంబర్ 11 ( వాస్తవ తెలంగాణ ):చిలుకానగర్ డివిజన్ లోని సీతారామ కాలనీ లో పల్లె రాజ్ కుమార్ గౌడ్, గూడూరు రమేష్ గౌడ్ ల ఆధ్వర్యంలో గణపతి పూజ అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఉప్పల్ తెలుగుదేశం పార్టీ నాయకులు పబ్బతి శేఖర్ రెడ్డి, భూత్కూర్ సాయి గౌడ్, కృష్ణ గౌడ్, నవీన్ గౌడ్ సతీష్ తదితరులు పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించి అన్నదాన కార్యక్రమం లో పాల్గొన్నారు.

## కరాటే బెల్ట్ గ్రేడింగ్ టెస్ట్ కార్యక్రమంలో పాల్గొన్న ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి





మల్లాపూర్, సెప్టెంబర్ 11( వాస్తవ తెలంగాణ ): మల్లాపూర్ డివిజన్ గోకుల్ నగర్ లోని శ్రీ చైతన్య టెక్నో స్కూల్ లో ఏర్పాటు చేసిన కరాటే గ్రేడింగ్ టెస్ట్ కార్యక్రమానికి ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి ముఖ్యఅతిథిగా హాజరై బెల్టులు అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కరాటే నేర్చుకోవడం అందరికీ అవసరం అని చిన్నతనంలోనే కరాటే మీద దృష్టి పెట్టాలని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో మల్లాపూర్ డివిజన్ కార్పొరేటర్ దేవేందర్ రెడ్డి హెచ్ బి కాలనీ డివిజన్ కార్పొరేటర్ ప్రభుదాస్, బి ఆర్ ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు సాయి జెన్ శేఖర్, రాజు కుమార్ తదితరులు పాల్గొన్నారు.

## వ్యర్థాలను చెరువులో వెయ్యొద్దు సిబ్బందికి సహకరించండి




–ఉప్పల్ డిప్యూటీ కమిషనర్ జి ఆంజనేయులు

ఉప్పల్, సెప్టెంబర్ 11 ( వాస్తవ తెలంగాణ ):గణపతి పూజ, ఇతర కార్యక్రమాల నుంచి వెలువడిన వ్యర్థాలను చెరువులు, బేబీ పాండ్లలో వేయవద్దని జీహెచ్ఎంసీ ఉప్పల్ సర్కిల్ –2 కమిషనర్ జి ఆంజనే–యులు విజ్ఞప్తి చేశారు. బేబీ పాండ్ వద్ద ఉన్న ప్రత్యేక డస్ట్ బిన్ కవర్లలో వేయాలని డీసీ ఆంజనేయులు సూచించారు. ఉప్పల్ పరిసర ప్రాంతాల ప్రజలు నిమజ్జనం చేసే సమయంలో సిబ్బందికి సహకరించాలని కోరారు. నిమజ్జన కోసం అవసరమైన ఏర్పాట్లు చేసినట్లు ఆయన తెలిపారు. నిమజ్జన కార్యక్రమాల్ని ఎప్పటికప్పుడు అధికారులు పర్యవేక్షిస్తున్నట్లు వెల్లడించారు. ఏమైనా ఇబ్బందులు ఎదురైనట్లయితే తమ దృష్టికి తీసుకురావాలని కోరారు.

## రేగళ్ల సతీష్ రెడ్డి ఆధ్వర్యంలో సామూహిక గణపతి హెూమం





కాప్రా, సెప్టెంబర్ 11( వాస్తవ తెలంగాణ ): భాగ్యనగర్ ఉత్సవ సమితి కాప్రా కన్వీనర్ రేగళ్ల సతీష్ రెడ్డి ఆధ్వర్యంలో బుధవారం ఉదయం 5 గంటలకు లోక కళ్యాణార్థం సామూహిక గణపతి హెూమం కార్యక్రమాన్ని కాప్రా డివిజన్లో సాయిమల అయ్యప్ప స్వామి దేవాలయంలో నిర్వహించడం జరిగింది. ఈ హెూమం లో భాగ్యనగర్ ఉత్సవ సమితి కాప్రా కో– కన్వీనర్స్ కమల్ పంత్,సురేష్ నాయక్, సభ్యులు సుజాత గౌడ్,వెంకట్ రెడ్డి,వెంకటేష్ గౌడ్, గోవిందరావు తదితరులు పాల్గొన్నారు.

## స్నేహితురాలి కుటుంబానికి అండగా స్నేహబలం

వాస్తవ తెలంగాణ ప్రతినిధి రామన్నపేట :స్నేహితురాలికి అండగా స్నేహితుల బలం చేకూరింది. భర్త మరణాంతరం ఇబ్బందుల్లోకి వెళ్ళిన కుటుంబాన్ని చిన్ననాటి స్నేహితులే ఆదరించారు. వివరాల్లోకి వెళితే మండల పరిధిలోని బోగారం గ్రామానికి చెందిన గుర్రం పారిజాత, వారి భర్త నరేందర్ ఇటీవల కాలంలో అనారోగ్యం కారణంగా మరణించారు. భర్త మరణాంతరం భార్య పారిజాత, ఇద్దరు పిల్లలను కుటుంబాన్ని పోషించడం ఇబ్బందిగా మారీ తీరని కష్టాల్లోకి వెళ్ళింది. విషయం తెలిసిన చిన్ననాటి స్నేహితులు స్పందించి అండగా ఉంటామని తెలిపి రూ.10000/– రూపాయల ఆర్థిక సహాయం అందజేసి, అండగా ఉంటామని తెలిపారు. వారికి అండగా నిలిచిన స్నేహితులలో రామన్నపేట కాంగ్రెస్ పార్టీ మహిళా అధ్యక్షురాలు గాదె శోభారాణి, గోగు ఝాన్సీ రాణీ, రాపోలు హేమలత, కూరేళ్ళ నవనీత లు ఉన్నారు. ఇబ్బందుల్లో ఉన్న తన స్నేహితురాలి కుటుంబాన్ని ఆదుకోవడానికి ఎవరైనా ముందుకు వేస్తే



6302945122 ఫోన్ పే లేదా గూగుల్ పే ద్వారా అందజేయగలరని కోరారు.

## క్రీడాకారులను అభినందించిన పిఏసిఎస్ చైర్మెన్ తంబురి శ్రీనివాస్

ఆర్మూర్ సెప్టెంబర్ 11, వాస్తవ తెలంగాణ ప్రతినిధి లి క్కి సావన్ కుమార్:

ఆర్మూర్ పట్టణం లోని ఇటీవల మండల స్థాయి ఆటల పోటీలలో ప్రతిభ కనబరిచిన ఇస్సాపల్లి పాఠశాలకు చెందిన 8 మంది విద్యార్థులను మరియు పిఈటి రాజేష్ ను ఆలూర్ సొసైటీ చైర్మన్ తంబూరి శ్రీనివాస్ మెమొంటోలతో సత్కరించి అభినందించారు. ఈ సందర్భంగా మునుముందు ఆటలలో మంచి ప్రదర్శన కనబరిచి గ్రామానికి మంచి పేరు తీసుకురావాలని చైర్మన్ సూచించారు. ఈ కార్యక్రమంలో స్థానిక నాయకులు డిసి ముత్తెన్న ,ఉపాధ్యాయులు జగదీష్, శ్రీనివాస్ ,కృష్ణారెడ్డి, లింబాద్రి ,చిన్నయ్య, అరుంధతి, అర్పిత



## ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి గారిని కలిసి పీర్జాదిగూడ మేయర్ అమర్ సింగ్

పీర్జాదిగూడ వాస్తవ తెలంగాణ న్యూస్: పీర్జాదిగూడ మున్సిపల్ కార్పొరేషన్ అభివృద్ధికి సహకరించాలని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి గారిని మేయర్ అమర్ సింగ్ గారు కోరారు. బుధవారం మేడ్చల్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంఛార్జ్ తోటకూర వజ్రేశ్ యాదవ్ గారు, మేడ్చల్ మాజీ ఎమ్మెల్యే మలిపెద్ది సుధీర్ రెడ్డి గారు, డీసీసీ అధ్యక్షులు సింగిరెడ్డి హరివర్ధన్ రెడ్డి గారి ఆధ్వర్యంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి గారిని మేయర్ అమర్ సింగ్ గారు కలిశారు. మేయర్గా నూతనంగా బాధ్యతలు స్వీకరించిన తర్వాత అమర్ సింగ్ గారు ముఖ్యమంత్రి గారిని మొదటిసారి కలిశారు. ఈ సందర్భంగా పీర్జాదిగూడలో చేపట్టాల్సిన అభివృద్ధి పనులకు, ఎస్ఎన్డీపీ పనుల కోసం నిధులు మంజూరు చేయాలని విజ్ఞప్తి చేశారు. బోడుప్పల్ మున్సిపల్ కార్పొరేషన్ మేయర్ తోటకూర అజయ్ యాదవ్ గారు, మేడ్చల్ మున్సిపాలిటీ చైర్మన్ దీపిక నర్సింహారెడ్డి గారు, బోడుప్పల్ డిప్యూటీ మేయర్ కొత్త స్రవంతి కిషోర్ గౌడ్ గారు సైతం ముఖ్యమంత్రి గారిని కలిసిన వారిలో ఉన్నారు. పీర్జాదిగూడ మున్సిపల్ కార్పొరేషన్ అభివృద్ధికి సహకరించాలని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి గారిని మేయర్ అమర్ సింగ్ గారు కోరారు. బుధవారం మేడ్చల్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంఛార్జ్ తోటకూర వజ్రేశ్ యాదవ్ గారు, మేడ్చల్ మాజీ ఎమ్మెల్యే మలిపెద్ది సుధీర్ రెడ్డి గారు, డీసీసీ అధ్యక్షులు సింగిరెడ్డి హరివర్ధన్ రెడ్డి గారి ఆధ్వర్యంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి గారిని మేయర్ అమర్ సింగ్ గారు కలిశారు. మేయర్గా నూతనంగా బాధ్యతలు స్వీకరించిన తర్వాత



అమర్ సింగ్ గారు ముఖ్యమంత్రి గారిని మొదటిసారి కలిశారు. ఈ సందర్భంగా పీర్జాదిగూడలో చేపట్టాల్సిన అభివృద్ధి పనులకు, ఎస్ఎన్డీపీ పనుల కోసం నిధులు మంజూరు చేయాలని విజ్ఞప్తి చేశా–రు. బోడుప్పల్ మున్సిపల్ కార్పొరేషన్ మేయర్ తోటకూర అజయ్ యాదవ్ గారు, మేడ్చల్ మున్సిపాలిటీ చైర్మన్ దీపిక నర్సింహారెడ్డి గారు, బోడుప్పల్ డిప్యూటీ మేయర్ కొత్త స్రవంతి కిషోర్ గౌడ్ గారు సైతం ముఖ్యమంత్రి గారిని కలిసిన వారిలో ఉన్నారు.

## ఏషియన్ యూనివర్సిటీ సాఫ్ట్ బాల్ పోటీలకు ఎంపికైన ఆర్మూర్ డిగ్రీ విద్యార్థినులు



ఆర్మూర్ సెప్టెంబర్ 11, వాస్తవ తెలంగాణ ప్రతినిధి లిక్కీ సావన్ కుమార్ :

తెలంగాణ సాంఘిక సంక్షేమ మహిళా గురుకుల డిగ్రీ కళాశాలలో చదువుతున్న అజ్మీర ఇందు, లకావత్ రాణిలు ఏషియన్ యూనివర్సిటీ మహిళల సాఫ్ట్ బాల్ పోటీలకు భారత జట్టు తరపున ఎంపికైనట్లు కళాశాల ప్రిన్సిపల్ డా. ఎస్ .చంద్రిక ఒక ప్రకటనలో తెలిపారు. అక్టోబర్ 15 నుంచి 19 వరకు తైవాన్ దేశంలోని తైచుంగ్ లో జరగనున్న 4 వ ఏషియన్ యూనివర్సిటీ ఉమెన్ సాఫ్ట్ బాల్ ఏషియా కప్– 2024 పోటీలకు ఆర్మూర్ కళాశాల విద్యార్థులు ఎంపిక కావడం పట్ల కళాశాల ప్రిన్సిపల్ హర్షం వ్యక్తం చేశారు. భవిష్యత్తులో విద్యార్థినులు ఒలంపిక్స్ లో కూడా పాల్గొని పథకాలు సాధించాలని ప్రిన్సిపల్ ఆకాంక్షించారు. కళాశాల విద్యార్థులు భారత జట్టుకు ఎంపికైనందుకు అజ్మీరా ఇందు, లకావత్ రాణి లను ప్రిన్సిపల్ మరియు అధ్యాపకులు ఘనంగా సన్మానించి శుభాకాంక్షలు తెలియజేశారు. కళాశాల ప్రిన్సిపాల్ డా. ఎస్ . చంద్రిక మాట్లాడుతూ విద్యార్థులు క్రీడలో పాల్గొని పథకం సాధించి దేశానికి మరియు కళాశాలకు పేరు ప్రతిష్టలు తీసుకురావాలని ఆకాంక్షించారు. ప్రిన్సిపల్, వైస్ ప్రిన్సిపల్, అధ్యాపకులు విద్యార్థినిలు హర్షం వ్యక్తం చేస్తూ అజ్మీర ఇందు మరియు లకావత్ రాణి లకు శుభాకాంక్షలు

## హైడ్రా కూల్చివేతలు ఆగవు ఆక్రమణదారులకు సీఎం రేవంత్ హెచ్చరిక

ప్రాజెక్టుల వద్ద కొంతమంది విలాసవంతమైన ఫామ్ హౌజ్ లను నిర్మించారని,అక్కడి నుంచి వచ్చే డ్రైనేజీని గండిపేటలో కలుపుతున్నారని సీఎం రేవంత్ రెడ్డి మండిపడ్డారు. ఉన్నోడి ఇంటి డ్రైనేజీతో నిండుతున్న ఆ చెరువులోని నీరు హైదరాబాద్ వాసులు తాగాల్నా? అని రేవంత్ రెడ్డి ప్రశ్నించారు. తెలంగాణ పోలీస్ అకాడమీలో ఇవాళ సబ్ ఇన్స్పెక్టర్ల మూడో బ్యాచ్ పాసింగ్ అవుట్ పరేడ్కు ముఖ్యమంత్రి రేవంత్రెడ్డి ముఖ్యఅతిథిగా హాజరై మాట్లాడారు. చెరువులను ఆక్రమణల నుంచి రక్షించేందుకు ప్రతిష్టాత్మకంగా హైడ్రాను తీసుకొచ్చామని రేవంత్ రెడ్డి పేర్కొన్నారు. అక్రమంగా నిర్మాణాలు చేపట్టిన వారు మర్యాదగా తప్పుకోవాలని, లేదంటే వాటిని కూల్చే బాధ్యత తాను తీసుకుంటానని స్పష్టం చేశారు. కూల్చివేతలపై స్టే తెచ్చుకున్నా.. న్యాయస్థానాల్లో కొట్లాడుతామని రేవంత్ రెడ్డి స్పష్టం అన్నారు. హైదరాబాద్ కాలుష్యం నల్గొండకు చేరుతుందని , ఆ కాలుష్యాన్ని నియంత్రించేలా చర్యలు చేపట్టాలని



జిల్లా నేతలు కోరినట్లు వివరించారు. ఆక్రమణలు తొలగించి మూసీ రివర్ ఫ్రంట్ డెవలప్ చేస్తామన్నారు. మూసీ చుట్టూ ప్రక్కల పేదల ఆక్రమణలు ఉన్నాయన్న రేవంత్%ొ% వారి పట్ల ప్రభుత్వం మానవీయంగా ఆలోచిస్తుందని తెలిపారు

## భక్తిశ్రద్ధలతో వినాయక పండుగను జరుపుకోవాలి సి ఐ వెంకటేశ్వరరావు

కూకట్ పల్లి సెప్టెంబర్ 11 (వాస్తవ తెలంగణ ): కూకట్ పల్లి కె పి హెచ్ బి డివిజన్ టెంపుల్ బస్ స్టాప్ లో కె.పి.హెచ్.బి. కల్చరల్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన గణనాథుని మండపం వద్ద పలు సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించారు. ఈ సందర్భంగా చిన్నారులు సాంస్కృతిక సాంప్రదాయ బద్దంగా నృత్యాలు చేశారు. రంగురంగుల హరివిల్లును వెదజల్లే విధంగా ఏర్పాటు చేసిన లైట్ల మధ్యన చిన్నారులు చేసిన నృత్యాలు అందరిని కట్టుకున్నాయి. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరైన కే.పి.హెచ్.బి. సిఐ వెంకటేశ్వరరావు మాట్లాడుతూ విజ్ఞానానికి నేపథ్యం వినాయకుడని వినాయక పర్వ దినోత్సవ సందర్భంగా ఏర్పాటుచేసిన పలు వినాయకుల వద్ద భక్తి శ్రద్ధలతో పండగ జరుపుకోవాలని సూచించారు. సనాతన ధర్మాన్ని కాపాడుతూ ఇతర మతాలను గౌరవించాల్సిన బాధ్యత పౌరుల పైన ఉందన్నారు. సమాజంలో అన్ని వర్గాల వారు బాగున్నప్పుడే సమాజం బాగుంటుందని అన్నారు. కె.పి.హెచ్.బి. కాలనీలో సాంస్కృతిక సంస్థను ఏర్పాటు చేసి వినాయక నవరాత్రోత్సవాల్లో భాగంగా నిర్వహించిన సంప్రదాయ



నృత్యం చేసిన చిన్నారులను అభినందించారు. ఈ సందర్భంగా సిఐ వెంకటేశ్వరరావుకు కూకట్ పల్లి కాంగ్రెస్ మాజీ అధ్యక్షుడు శేరి సతీష్ రెడ్డి ఘనంగా సత్కరించారు. కార్యక్రమంలో కె పి హెచ్ %ఎ% ఎస్ఐ సుమన్ కాంగ్రెస్ సీనియర్ నాయకులు సంజీవ్ రావు, మేకల మైకల్, దేవ సహాయం రవి, రాజేష్ గౌడ్,అరవింద్ రెడ్డి, నలినీకాంత్, లుంగీరాజు, రాజు ముదిరాజు, శేషగిరి నాయుడు, తదితరులు పాల్గొన్నారు.

## విద్యుత్ ఉద్యోగులకు వెంటనే పెన్షన్ సౌకర్యం కల్పించాలి

వాస్తవ తెలంగాణ ప్రతినిధి రామన్నపేట : గత 22 సంవత్సరాలలో విద్యుత్ శాఖలో వివిధ హెూదాలలో పని చేస్తూ పదవీ విరమణ చేసిన లైన్మెన్ దావుల మల్లయ్య కి తెలంగాణ ఎలక్ట్రిసిటీ ఎంప్లాయిస్ 1104 యూనియన్ చౌటుప్పల్ డివిజన్ కార్యవర్గం ఆధ్వర్యంలో బుధవారం ఘనంగా సన్మానించారు. ఈ సమావేశానికి డివిజన్ అధ్యక్షులు అల్లె రమేష్ సభ అధ్యక్షత వహించారు. ముఖ్య అతిథులుగా చౌటుప్పల్ డివిజనల్ ఇంజనీర్ పి. విజయ భాస్కర్ రెడ్డి యాదాద్రి జిల్లా అధ్యక్షులు పడిగం. యాదగిరి జిల్లా కార్యదర్శి యస్. అమర్నాథ్ హాజరైనారు. డివిజనల్ ఇంజనీర్ మాట్లాడుతూ విద్యుత్ శాఖలో విధులు నిర్వహించడం ఎంతో బాధ్యతలతో కూడుకున్న విషయమని వారు తెలిపారు. ఈ సమావేశంలో చౌటుప్పల్ డివిజన్



కార్యదర్శి జి సోమేశ్వర్ రెడ్డి సురేందర్ రెడ్డి తిరుమలయ్య శ్రీనివాస్ రెడ్డి విజయ వెంకటేశం శ్రీధర్ నరసింహ మీర్జా షకీల్ బేగ్ రమేష్ రెడ్డి రాములు మల్లయ్య సురేష్ శ్రీనివాస్ నరేందర్ చాన్ భాష వేణు ప్రభాకర్ తదితర విద్యుత్ ఉద్యోగులు పాల్గొన్నారు.

# ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి ప్రత్యేక కృతజ్ఞతలు

**–రజక ఐక్యవేదిక జిల్లా యువజన అధ్యక్షులు మీర శ్రావణ్ కుమార్**



**ఆర్మూర్ సెప్టెంబర్ 11, వాస్తవ తెలంగాణ ప్రతినిధి:** లిక్కి సావన్ కుమార్: రజక ఐక్య వేదిక జిల్ల యువజన విభాగం అధ్యక్షులు మీర శ్రావణ్ కుమార్ మాట్లాడుతూ నిన్న జరిగిన చాకలి ఐలమ్మ 39 వర్ధంతి సందర్భంగా నిర్వహించినటువంటి సభలో ముఖ్యమంత్రివర్యులు ఎనుముల రేవంత్ రెడ్డి చాకలి ఐలమ్మ యొక్క ధీరత్వాన్ని తన ధైర్యాన్ని గుర్తు చేసుకుంటూ చాకలి ఐలమ్మ లాగే ప్రతి ఒక్క మహిళ ధైర్యంతో పోరాడాలని స్ఫూర్తిదాయకంగా ఉండాలని తెలుపుతూ కోటి మహిళ యూనివర్సిటీ కి ఐలమ్మ పేరు పెడుతున్నట్లు ప్రకటించడంపై యావత్ నిజామాబాద్ రజక బిడ్డలందరూ హర్షిస్తూ రజక ఐక్యవేదిక నిజామాబాద్ తరఫున ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కి హృదయపూర్వక ధన్యవాదాలు తెలుపుతూ అలాగే చాకలి ఐలమ్మ మనవరాలు శ్వేత కి మహిళా కమిషన్ సభ్యురాలుగా నియమించడం కూడా చాలా సంతోషంగా ఉందని అన్నారు ఐలమ్మ కుటుంబ సభ్యులకు ప్రభుత్వంలో భాగస్వాములుగా ఉండాలని రేవంత్ రెడ్డి భావించడం కూడా చాలా సంతోషంగా ఉందన్నారు చాకలి ఐలమ్మ కుటుంబానికి తోపాటు యావత్ రజక జాతికి కూడా ఒక గొప్ప గౌరవం దక్కిందని అన్నారు.

# బాధిత కుటుంబాలకు మాజీ సర్పంచ్ మంచి కట్ల శ్రీనివాస్, సహాయం.

చేగుంట,**వాస్తవ తెలంగాణ** న్యూస్ ప్రతినిధి సోమ ప్రవీణ్.మెదక్ జిల్లా, చేగుంట పట్టణనికి , చెందిన మాజీ సర్పంచ్ మంచి కట్ల శ్రీనివాస్, ,బాధిత కుటుంబాలకు 50 కేజీల బియ్యం, అందజేయడం జరిగింది. బాధిత కుటుంబాలకు చెరి, 50 కిలోల, చొప్పున బియ్యం అందజేశారు. చేగుంట గ్రామానికి చెందిన ఆగమయ్య ,భార్య యశోద,మరియు, ,మ్యాతరి రామచంద్రం మ-రణించిన రోజున వారి కుటుంబ సభ్యులను పరామర్శించి 5000 రూపాయల ,చొప్పున అందజేసిన కుటుంబాలకు మాజీ సర్పంచ్, మంచి కట్ల శ్రీనివాస్. ,మాట ఇచ్చిన ప్రకారం దశదినకర్మ కోసం 50 కిలోల ,చొప్పున బియ్యం ,నేడు అందజేశారు. ఈ కార్యక్రమంలో ,మంచి కట్ల శ్రీనివాస్, తో పాటు , సోమ వెంకటి, , సోమ రాములు, సోమ సత్యనారాయణ ,ఎర్ర యాదగిరి, కామారం



ఆంజనేయులు,ఎరుకల లక్ష్మణ్, రాజ్ సింగ్, శ్రావణ్ ,బాబు, గణేష్,తదితరులు పాల్గొన్నారు.

# న్యాస్ పరీక్షను పరిశీలించిన ఏఎంవో.

సంగారెడ్డి వాస్తు తెలంగాణ న్యూస్ ప్రతినిధి టీ మాణిక్యం: సంగారెడ్డి పట్టణంలోని పోతిరెడ్డిపల్లి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో 6,9 తరగతి విద్యార్థులకు నిర్వహించిన న్యాష్ పరీక్షకు సమగ్ర శిక్ష ఏ ఎం ఓ అనురాధ ఆకస్మికంగా పరిశీలించారు. విద్యార్థులు పరీక్ష రాస్తున్న తీరును ఆమె పరిశీలించారు కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు పాల్గొన్నారు.



# సంగారెడ్డి వినాయక మండపాలలో ఘనంగా కుంకుమార్చనలు.

సంగారెడ్డి **వాస్తవ తెలంగాణ** న్యూస్ ప్రతినిధి టీ మాణిక్యం: సంగారెడ్డి పట్టణంలోని సాయి మాణిక్ నగర్లోని వినాయక మండపంలో బుధవారం మహిళలు సాంఘిక కుంకుమార్చనలు నిర్వహించారు. అంత ముందు గణపతి ప్రత్యేక పూజా కార్యక్రమాలను జరిపించారు మహిళలు లలిత సహస్ర పారాయణ అన్ని చదివారు. స్త్రీలు గణపతి పారాయణం చేస్తే వారికి ప్రత్యేక అనుకూలమైన పనులు జరుగుతాయి వాళ్ళ యొక్క నమ్మకం. వినాయక నవరాత్రులు పూజలు చేసిన వారికి అనేకుడు అనేక కోరికలు వాళ్ళు అనుకున్న కోరికలు జరుగుతాయని భక్తుల యొక్క ఆచరణ. మంటప ఆవరణలో అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు. భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని ఆ యొక్క గణేష్ ని దర్శించుకున్నారు.



# సంగారెడ్డి జిల్లా ప్రభుత్వ ఆసుపత్రిలో అన్నదాన కార్యక్రమం.



సంగారెడ్డి **వాస్తవ తెలంగాణ** న్యూస్ ప్రతినిధి టీ మాణిక్యం:సంగారెడ్డి జిల్లా ప్రభుత్వ ఆసుపత్రిలో సాహితీ హాస్పిటల్ మేనేజింగ్ డైరెక్టర్ రాము గురుస్వామి ఆధ్వర్యంలో బుధవారం అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. అయ్యప్ప స్వామి అపారమైన ప్రతి బుధవారం అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు ఆయన తెలిపారు. గవర్నమెంట్ ఆసుపత్రికి వచ్చేటటువంటి పేషెంట్లు పేదలు ఉంటారు కాబట్టి వారికి అన్నదానం చేయడం మంచిదని ఆయన తెలిపారు. దానంలో కెల్లా అన్నదానం పెద్దదని గురువులు చెప్పినట్టుగా మనం కూడా మనకు తోచిన సాయం నిరుపేదలకు అన్నదానం చేస్తే మనకు దేవుడు ఎప్పుడో ఒకసారి ఆపదలో ఆదుకుంటాడని ఆయన తెలిపారు.. ఆస్పత్రికి వచ్చిన రోగులు వారి బంధువులకు 500 మంది సుమారుగా అన్నదానం చేసినట్లు ఆయన పేర్కొన్నారు.

# మెదక్ మెడికల్ కాలేజీ మంజూరు.

**వాస్తవ తెలంగాణ** న్యూస్ మెదక్ ప్రతినిధి ఆంజనేయులు: బుధవారం మెదక్ మెడికల్ కలశాల మంజూరి సందర్భంగా పీళ్ళికొటాలలో ఉన్న తాత్కాలిక మెడికల్ కళాశాల భవనాన్ని జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్ తో కలిసి మెదక్ ఎమ్మెల్యే మైనంపల్లి రోహిత్ రావు పరిశీలించరు అనంతరం కేక్ కట్ చేసి సంబరాలు జరుపుకున్నారు. మాతా శిశు సంరక్షణ ఆరోగ్య కేంద్రం పక్కన నిర్మించనున్న శాశ్వత మెడికల్ కాలేజీ భవన నిర్మాణ స్థలాన్ని కలెక్టర్ రాహుల్ తో కలిసి ఎమ్మెల్యే రోహిత్ రావు జిల్లా ప్రభుత్వ వైద్య కళాశాలలో ఏ బ్లాక్, సి బ్లాక్ భావనాలను, సమకూర్చిన, ఫర్నిచర్, పరికరాలను పరిశీలించారు. ఈ సందర్భంగా మెదక్ శాసనసభ్యులు మైనంపల్లి రోహిత్ రావు మాట్లాడుతూ మేము అధికారంలోకి వచ్చిన ఎనిమిది నెలలోనే మెడికల్ కాలేజీ మంజూరు అయిందన్నారు. జిల్లా ప్రజల ఆకాంక్ష నెరవేరిన వేళ వైద్య విద్యకు న్యాయం చేసిన వేళ జిల్లాలో యువత ఇంజనీర్లుగా డాక్టర్లుగా ఐఏఎస్ ఐపీఎస్ ఆఫీసర్లుగా తయారయ్యే వేల ఎన్నో అవాంతరాల తర్వాత ఎట్టకేలకు మెదక్ మెడికల్ కాలేజ్ మంజూరి చేసినందుకు ముఖ్య మంత్రి రేవంత్ రెడ్డి కి, ఆరోగ్య శాఖ మంత్రి దామోదర్ రాజనర్సింహ కు జిల్లా కలెక్టర్ కు, అధికారులకు మెదక్ ఎమ్మెల్యే మైనంపల్లి రోహిత్ రావు కృతజ్ఞతలు తెలిపారు. నర్సింగ్ కళాశాల,మెడికల్ కళాశాల ఒకే ప్రాంగణంలో ఉండే విధంగా చూడాలని జిల్లా కలెక్టర్ కు ఎమ్మెల్యే సూచించారు. జిల్లా అభివృద్ధికి ఎటువంటి సహాయ సహకారాలు కావాలన్నా అందిస్తానని ఎమ్మెల్యే స్పష్టం చేశారు. అనంతరం పీళ్ళికొటాలలో రాష్ట్ర ప్రభుత్వం కేటాయించిన మెడికల్ కళాశాల భూమిని శాసనసభ్యులు మైనంపల్లి రోహిత్ రావు, జిల్లా కలెక్టర్ పరిశీలించి భవన నిర్మాణాలకు ప్రభుత్వ ఆదేశాల ప్రకారం చర్యలు తీసుకున్నట్లు వివరించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్ మాట్లాడుతూ జిల్లా పునర్విభజనలో భాగంగా మెదక్ ప్రత్యేక జిల్లా అయినా కూడా అంత అభివృద్ధి చెందలేదని జిల్లా అభివృద్ధిలో విద్యా ,వైద్యం సౌకర్యాలు మెరుగు ప్రధాన పాత్ర పోషిస్తాయని చెపా-



ఏరు వైద్య కళాశాల మంజూరు కావడం దీని వెనక విశేష కృషి చేసిన జిల్లా మంత్రివర్యులు, శాసనసభ్యులు, హెల్త్ సెక్రెటరీ , ధన్యవాదాలు తెలిపారు. అనుభవజ్ఞులైన వైద్యాధికారులు ఉండడం స్థానికంగా ఉండి పేద ప్రజలకు ఉచిత వైద్య సేవలు అందించాలని వైద్య కళాశాల అభివృద్ధికి కృషి చేస్తున్న మెడికల్ యంత్రాంగానికి అభినందనలు తెలిపారు. అంతకుముందు మెదక్ పట్టణంలో కాంగ్రెస్ శ్రేణులు రాందాస్ చౌరస్తాలో ముఖ్య మంత్రి రేవంత్ రెడ్డి,మెదక్ ఎమ్మెల్యే మైనంపల్లి రోహిత్ రావు చిత్ర పటాలకు పాలాభిషేకం చేసి టపాసులు కాల్చి మిఠాయిలు తినిపించకుని సంబరాలు చేసుకున్నారు. ఈ కార్యక్రమంలో మెడికల్ కళాశాల ప్రిన్సిపల్ రవీందర్, ఏరియా ఆసుపత్రి సూపరిండెంట్ శివ దయాల్, తాసిల్దార్ లక్ష్మణ్ బాబు, మున్సిపల్ చైర్మన్ చంద్రపాల్ వార్డ్ కౌన్సిలర్లు, వివిధ ప్రభుత్వ అధికారులు , మెడికల్ కళాశాల సిబ్బంది ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు

# ఖమ్మంలో వరద బాధితులకు నిత్యవసరాలు అందజేసిన మానవసేవే మాధవసేవ టీం.



**వాస్తవ తెలంగాణ** రిపోర్టర్ మల్కాజిగిరి :ఖమ్మం వరద బాధితులకు అండగా ఉండాలనే ఉద్దేశంతో మల్కాజిగిరి కి చెందిన మానవసేవే మాధవసేవ టీం, గత మూడు రోజుల నుండి మానవసేవ మాధవసేవ గ్రూప్ సభ్యుల తో పాటు మల్కాజిగిరి కుషాయిగూడ తో తమ శ్రేయోభిలాషి నుంచి సేకరించిన 15 క్వింటాళ్ల బియ్యం, నిత్యవసర సరుకులను, మంగళవారం ఉదయం మల్కాజిగిరి గౌతమ్ నగర్ చౌరస్తా నుండి ఖమ్మం కి ఆటో ద్వారా నిత్య నిత్యవసరాల సరుకులతో బయలుదేరి, ఖమ్మంలోని కర్ణ గిరి గృహకల్ప కాలనీ, జలగం నగర్ బస్తీలో వరద బాధితులకు బియ్యంతో పాటు నిత్యవసర సరుకులను అందజేశారు. ఈ సందర్భంగా మానవసేవే మాధవసేవ ప్రతినిధి కుమ్మరి రాజు మాట్లాడుతూ, ఖమ్మంలో వరద బాధితులు సహాయ కోసం ఎదురు చూస్తున్నారని, మల్కాజ్గిరి తో పాటు ఇతర జిల్లాలోని ఉన్న ప్రజలు, ఎన్జీవోలు, ఖమ్మం వరద బాధితకు తోచిన సహాయాన్ని చేసి వాళ్ళని ఆదుకోవాలని కోరారు. కార్యక్రమంలో మానవసేవే మాధవసేవ ప్రతినిధులు కుమ్మరి రాజు, మహమ్మద్ రషీద్, పోచంపల్లి మహేష్ , వెంకటరమణ, నరేష్ తో పాటు స్థానికు విలేకరులు చంద్రశేఖర్, నరేష్ తదితరులు పాల్గొన్నారు.

# సమస్యలు పరిష్కరించాలని ఎమ్మెల్యే కు వినతి పత్రం



**వాస్తవ తెలంగాణ** రిపోర్టర్ మల్కాజిగిరి: మల్కాజ్గిరి నియోజకవర్గంలోని వినాయక నగర్ డివిజన్ పరిధిలోని హిల్ కాలనిలోని శ్మశానవాటిక లో బోరు మరమ్మత్తు చేయించాలని ఎమ్మెల్యే వినతిపత్రం అందించిన స్థానికులు. సానుకూలంగా స్పందించిన గౌరవ శాసన సభ్యులు మర్రి రాజశేఖర్ రెడ్డి. రమేష్,లక్ష్మి నారాయణ, నరసింహ,అంజయ్య, బి.ఆర్.ఎస్ నాయకులు ఫరీద్, డివిజన్

# అన్ని దానాల కన్నా అన్నదానం ఎంతో మిన్న

సూర్యాపేట టౌన్, సెప్టెంబర్ 11(**వాస్తవ తెలంగాణ** న్యూస్) : అన్ని దానాల కన్నా అన్నదానం ఎంతో మిన్న అని 45 వ వార్డు కౌన్సిలర్ గండూరి పావని కృపాకర్ అన్నారు. గణేష్ నవరాత్రుల్లో భాగంగా బుధవారం ఐదో రోజు సూర్యాపేట జిల్లా కేంద్రంలోని 45వ వార్డు శ్రీ వాసవి కాలనీలో ఏర్పాటుచేసిన వినాయకుని విగ్రహం వద్ద ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం అన్నదా న దాతగా వ్యవహరించి భక్తుల అన్న ప్రసాద వితరణ చేశారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ అన్ని దానాల కన్నా అన్నదానం ఎంతో పవిత్రమైంది అన్నారు. గత కొన్ని సంవత్సరాలుగా 45వ వార్డులు వినాయక విగ్రహాలు నెలకొల్పడంతో పాటు ఎక్కువగా అన్నదానాలకు ప్రాముఖ్యతనిస్తూ ఆర్థికంగా సహకరిస్తున్నామని తెలిపారు. కుల మతాలకతీతంగా జరుపుకొని వినాయకుని పండుగలో అన్నదాన దాతగా వ్యవహరించడం అదృష్టంగా భావిస్తున్నామన్నారు. ఈ నెల 16న జరిగే గణేష్ నిమజ్జోత్సవాన్ని శాంతియుతంగా జరుపుకొని సూర్యాపేటలో 45 వార్డు ఆదర్శంగా నిలవాలన్నారు. ప్రతి ఒక్కరు ఆధ్యాత్మికతను పెంపొందించుకొని నడుచుకోవాలని అన్నారు. వినాయకుని ఆశీస్సులతో 45వ వార్డు ప్రజలు సుఖ సంతోషాలతో ఉండాలని స్వామిని కోరుకున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో గజ్జి నాగేందర్, మిట్టపల్లి రమేష్, నగిరి సుదర్శన్, నల్లపాటి రమేష్, తేడ్ల



యాదగిరి, యమ సందీప్, యమ లక్ష్మీనారాయణ, శిరీష, శ్రీదేవి, జ్యోతి, కలకోట నరసయ్య,రేవతి, దేవరశెట్టి సురేష్, గుమ్మడి వెల్లి సత్యనారాయణ, గుండా శంకర్, అనురాధ,రాధిక తది తరులు పాల్గొన్నారు.

# కలెక్టర్ కార్యాలయం ముందు మాల మహానాడు ధర్నా

సంగారెడ్డి **వాస్తవ తెలంగాణ** న్యూస్ ప్రతినిధి టీ మాణిక్యం: ఎస్సీ వర్గీకరణ అమలు చేయవద్దని కోరుతూ మాల మహానాడు ఆధ్వర్యంలో కలెక్టర్ కార్యాలయం ముందు బుధవారం ధర్నా నిర్వహించారు జిల్లా అధ్యక్షుడు జనార్దన్ మాట్లాడుతూ ఎస్సీ వర్గ కరుణ అమలు చేయడం రాజ్యాంగానికి కలుద్దామని తెలిపారు. వర్గీకరణ అమలకు అనుకూలంగా ఇచ్చిన సుప్రీంకోర్టు తీర్పును సమీక్షించాలని కోరుతూ అరే చెప్పాలి. వర్గీకరణ అనేది రాజ్యాంగ పరిధిలో ఉంటుందని సుప్రీంకోర్టు స్పష్టం చేసిన రాష్ట్ర నాయకులు దుంకులాట మంచిది కాదని ఆయన తెలిపారు. మాల మాదిగల మధ్య చిత్తు పెట్టినటువంటి కాంగ్రెస్ ప్రభుత్వాన్ని ఎవరు సహించాలని ఆయన కొనియాడారు. హైకోర్టులు సుప్రీంకోర్టులు ఎన్నిసార్లు చెప్పినట్టువాళ్ళమానాడు ప్రజలు వింటున్నారే తప్ప వేరే రిజర్వేషన్ల



వారు వినడం లేదని ఆయన అసహనం వ్యక్తం చేశారు. ఏది ఏమైనా ఎస్సీ వర్గీకరణ జరిగేది లేదంటూ తెలియజేసి చెప్పారు. అనంతరం టిఆర్ఓ , పద్మజారానికి వినతిపత్రం సమర్పించారు గన్నాలు నాయకులు మాల మహానాడు సంఘాల వారు అందరూ పాల్గొన్నారు.

# పేద ప్రజల పాలిట వరం ముఖ్యమంత్రి సహాయ నిధి కౌన్సిలర్ కౌడే మహేష్ కురుమ

మేడ్చల్ **వాస్తవ తెలంగాణ** న్యూస్: మేడ్చల్ మున్సిపాలిటీ పరిధిలోని 23వ వార్డుకు చెందిన కందికట్ల చంద్రకళ అనారోగ్యంతో ప్రైవేటు ఆసుపత్రిలో చికిత్స పొంది కోలుకోవడం జరిగింది.ఇట్టి విషయాన్ని స్థానిక కౌన్సిలర్ కౌడే మహేష్ కురుమ దృష్టికి తీసుకురావడంతో మేడ్చల్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇన్ చార్జ్ తోటకూర వజ్రేష్ జంగయ్య యాదవ్, మేడ్చల్ జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు సింగిరెడ్డి హరివర్ధన్ రెడ్డి, మేడ్చల్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇన్ చార్జ్ తోటకూర వజ్రేష్ జంగయ్య యాదవ్ సహకారంతో కందికట్ల చంద్రకళ కి మేడ్చల్ మున్సిపల్ చైర్ పర్సన్ మర్రి దీపికా నర్సింహ్మా రెడ్డి, మేడ్చల్ మున్సిపాలిటీ 23వ వార్డు కౌన్సిలర్ కౌడే మహేష్ కురుమ చేతుల మీదుగా కందికట్ల విజయ్ కుమార్ కి 36,000/- రూపాయల సీ.ఎం. రిలీఫ్ ఫండ్ చెక్కును అందజేయడం జరిగింది. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం పేదవాడిని ఆదుకుంటూ అండగా ఉంటుందని సీఎం సహాయనిధి ద్వారా ఎంతో



మంది పేద ప్రజలు లబ్ధి పొందుతున్నారని పేర్కొనడం జరిగింది.ఈ కార్యక్రమంలో మేడ్చల్ పట్టణ మాజీ ఉప సర్పంచ్ మర్రి నర్సింహ్మా రెడ్డి, మేడ్చల్ మున్సిపల్ కౌన్సిలర్ మర్రి శ్రీనివాస్ రెడ్డి, మేడ్చల్ జిల్లా ఎన్ ఎస్ యూ ఐ కార్యదర్శి లవంగు రాకేష్ వంజరి, మేడ్చల్ మున్సిపాలిటీ ఎన్ ఎస్ యూ ఐ అధ్యక్షులు గుండ శ్రీధర్ కురుమ, కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు యువకులు తదితరులు పాల్గొన్నారు.

# భూగర్భ డ్రైనేజీ నిర్మాణ పనులను పరిశీలించిన :కార్పొరేటర్ మేకల సునీత రాము యాదవ్

**వాస్తవ తెలంగాణ** రిపోర్టర్ మల్కాజిగిరి : భూగర్భ డ్రైనేజీ నిర్మాణ పనులలో నాణ్యత ప్రమాణాలు పాటించాలని గౌతమ్ నగర్ డివిజన్ కార్పొరేటర్ మేకల సునీత రాము యాదవ్ అన్నారు. బుధవారం గౌతమ్ నగర్ డివిజన్ పరిధిలోని జ్యోతి నగర్ లో సుమారు 14 లక్షల రూపాయల వ్యయంతో కొనసాగుతున్న భూగర్భ నిర్మాణ పనులను ఆమె పరిశీలించారు. ఈ సందర్భంగా కార్పొరేటర్ మాట్లాడుతూ గౌతమ్ నగర్ డివిజన్ పరిధిలోని అన్ని కాలనీలలో మౌలిక వసతుల కల్పనకు కృషి చేస్తున్నామన్నారు. ఈ కార్యక్రమంలో జలమండలి మేనేజర్ నవీన్, బీ ఆర్ ఎస్ సీనియర్ నాయకులు మేకల రాము యాదవ్, జ్యోతి నగర్ కాలనీ సంక్షేమ సంఘం అధ్యక్షులు మనోజ్, బిజెపి నాయకులు మా శెట్టి అనిల్ గుప్తా మరియు టిఆర్ఎస్ నాయకులు కాలనీవాసులు తదితరులు



# బీసీజీ ఆన్లైన్ సర్వే ఆశ వర్కర్లతో చేయించరాదు



– జిల్లా కోశాధికారి కె. నర్సమ్మ

**వాస్తవ తెలంగాణ** న్యూస్ మెదక్ ప్రతినిధి ఆంజనేయులు:బి.సి.జి ఆన్లైన్ సర్వే ఆశా వర్కర్లతో చేయించరాదని బుధవారం జిల్లా డిఎంహెచ్ఓ కార్యాలయంలోని %శూ.ా% నవీన్ గారికి వినతిపత్రం అందజేయడం జరిగింది. ఈ సందర్భంగా జిల్లా కోశాధికారి కే. నర్సమ్మ మాట్లాడుతూ. ఆశావర్కర్స్ తో రిజిస్టర్ సర్వే తో పాటుగా ఆన్లైన్ సర్వే చేయాలని ఏఎన్ఎంలు, సూపర్వైజర్లు, డాక్టర్లు ఆశ వర్కర్లపై ఒత్తిడి చేస్తున్నారు. ఇప్పటికే రిజిస్టర్ లో పేర్లు రాయడం చేస్తున్నారన్నారు. అయినా ఆశలతో ఆన్లైన్లో సర్వే ఎక్కించాలని ప్రయత్నం చేస్తున్నారు. ఆన్లైన్లో సర్వే ఎక్కించడం ఆశాలందరికీ సాధ్యం కాదన్నారు. ఫోన్ ద్వారా ఆన్లైన్ సర్వే చేయడం అందరికీ రాదు అన్నారు. అలాగే ఆశ వర్కర్లకు నెలకు 2 ఏ.ఎం.సిలు తేవాలంటున్నారన్నారు. స్కూటమి డబ్బులు తేవాలని ఒత్తిడి చేస్తున్నారు. ఇట్టి విషయాన్ని ఇంతకుముందు కూడా డిఎంహెచ్ఓ గారి దృష్టికి తీసుకు వెళ్ళాము. అయినా మళ్లీ పిహెచ్సి లలో ఆశలతోనే ఆన్లైన్ సర్వే చేయించాలని ఒత్తిడి చేస్తున్నారు.స్కూటమి క్యాంపులు నిర్వహించి శాంపుల్స్ తీసుకోవాలన్నారు. స్కూటమి డబ్బాలు ఆశాలతో తెప్పించరాదన్నారు. కానీ ఆశాలతో అదనపు గోరంగా పని ఒత్తిడి తెస్తున్నారు. కావున ఇప్పటికైనా అధికారులు స్పందించి ఆశల సమస్యలను పరిష్కరించాలని వారు డిమాండ్ చేశారు. లేనిపక్షంలో పెద్ద ఎత్తున ఆందోళన కార్యక్రమాలు చేపడతామని వారు హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ఆశా వర్కర్ యూనియన్ నాయకురాలు గంగామణి, మంజుల, తదితరులు పాల్గొన్నారు.

# మెదక్ జిల్లా సభ్యత్వం ప్రారంభం



**వాస్తవ తెలంగాణ** న్యూస్ మెదక్ ప్రతినిధి ఆంజనేయులు: బుధవారం టీఎన్జీవో భవన్ లో మెదక్ జిల్లా సభ్యత్వ నమోదు కార్యక్రమం జిల్లా అధ్యక్షుడు గడ్డం శ్రీనివాస్ ఆధ్వర్యంలో ప్రారంభించడం జరిగింది ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ఎమ్మెల్యే పాల్వాయి హరీష్ రాష్ట్ర నాయకులు డాక్టర్ మురళి గౌడ్ పాల్గొనడం జరిగింది ఈ సందర్భంగా ముఖ్య అతిథి ఎమ్మెల్యే పాల్వాయి హజ్ గారు మాట్లాడుతూ ప్రతి ఒక్క కార్యకర్త మహోద్యమంలా ముందుకు సాగించాలని మరియు స్థానిక సంస్థల ఎలక్షన్ లో బిజెపి సత్తా చాటాలని సూచించడం జరిగింది , జిల్లా అధ్యక్షులు గడ్డం శ్రీనివాస్ ఈ యొక్క మెంబర్షిప్ స్థానిక సంస్థల ఎలక్షన్ లో చాలా ప్రభావితం చూపుతుందని మోడీ గారి సారథ్యంలో ఉన్న ప్రభుత్వానికి మనం చేసే మెంబర్షిప్ వలన ఇంకా బలం చేకూరాలని సూచించడం జరిగింది, రాష్ట్ర నాయకులు డాక్టర్ మురళి గౌడ్ మాట్లాడుతూ ప్రపంచమంతా భారతదేశం వైపు చూస్తున్నది దీనికి కారణమైన నరేంద్ర మోడీ గారికి మద్దతుగా నిలవాలని ప్రతి ఒక్కరూ ఎదురుచూస్తున్నారు గణనీయంగా మెంబర్షిప్ చేయాలని పిలుపునివ్వడం జరిగింది కార్యక్రమం లో బిజెపి మెదక్ జిల్లా అధ్యక్షులు గడ్డం శ్రీనివాస్ తో పాటు, రాష్ట్ర నాయకులు డాక్టర్ మురళి గౌడ్ ..రాష్ట్ర కార్యవర్గ సభ్యులు మరియు రఘువీరారెడ్డి, జిల్లా ప్రధాన కార్యదర్శిలు %మీచీ% రెడ్డి %జష్ట్ర% శ్రీనివాస్ లు, జిల్లా ఉపాధ్యక్షులు తీగల శ్రీనివాస్ గౌడ్, జిల్లా కార్యదర్శి వెలుముల మహేశ్వరి ,మోర్చాల జిల్లా అధ్యక్షులు బైండ్ల సత్యనారాయణ, గడ్డం కాశి సీనియర్ నాయకులు రాగి రాములు వివిధ మండలాల అధ్యక్షులు నాయిని ప్రసాద్, పోగుల రాజు, రంజిత్ రెడ్డి,ప్రభాకర్, బి రాములు, చంద్రశేఖర్, భాను మరియు నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు

# మెదక్ మెడికల్ కళాశాలకు అనుమతి.

**వాస్తవ తెలంగాణ** న్యూస్ మెదక్ ప్రతినిధి ఆంజనేయులు: బుధవారం




గత ప్రభుత్వం ఎన్నికల ముందు ఆగమేగాలపై మెడికల్ కళాశాలకు శంకుస్థాపన చేసివదిలేస్తే, రాష్ట్ర ప్రభుత్వం 8 మెడికల్ కళాశాలకు అనుమతులు కోరితే నాలుగు మెడికల్ కళాశాలలకు అనుమతి వచ్చింది మిగతా నాలుగు మెడికల్ కళాశాలకు మౌలిక సదుపాయాలు సరిగ్గా లేవని జాతీయ మెడికల్ మండలి తిరస్కరించింది, ఈ విషయంలో రాష్ట్రంలో ఉన్న కాంగ్రెస్ ప్రభుత్వం నిర్లక్ష్యం చేస్తే , స్థానిక బిజెపి ప్రతినిధులము, జిల్లా అధికారులను సంప్రదించి, స్థానిక ఎంపీ .మాధవనేని రఘునందన్ రావు దృష్టికి తీసుకెళ్లడం జరిగింది, వారు వెంటనే స్పందించి, జిల్లా అధికారితో చర్చించి, జాతీయ మెడికల్ మండలి వారితో మాట్లాడి మెదక్ మెడికల్ కాలేజ్ అనుమతి వచ్చేలా విశేష కృషి చేశారు , అందుకు నేడు భారతీయ జనతా పార్టీ మెదక్ జిల్లా ఆధ్వర్యంలో మెదక్ పట్టణం లోని బస్సు డిపో వద్ద పాలాభిషేకం చేసి పటాకులు కాల్చి సంబరాలు చేసుకొని, ఒకరికి ఒకరు అభినందనలు తెలుపుకొని, స్థానిక %వీూ% రఘునందన్ రావు గారికి, కేంద్ర హెల్త్ మినిస్టర్ జేపీ నడ్డా గారికి, ప్రధాన మంత్రి నరేంద్ర మోడీ గారికి ధన్యవాదములు తెలుపుతూ పాలాభిషేకం చేయడం జరిగింది ఈ అనుమతి రావడం లో నిర్లక్షం వహించిన కాంగ్రెస్ ప్రభుత్వం మెదక్ ప్రజలకు క్షమాపణ చెప్పాల్సింది పోయి సంబరాలు చేసుకోవడం సిగ్గు చేటు ఈ కాంగ్రెస్ ప్రభుత్వ వైకరీ ఎలా వుంది అంటే మందికి పుట్టిన బిడ్డను మా బిడ్డా అని ముద్దాడినట్టు వుంది ఇకనైనా మెదక్ అభివృద్ధికి కృషి చేయాలని మేము డిమాండ్ చేస్తున్నాము ఇట్టి కార్యక్రమం లో బిజెపి మెదక్ జిల్లా అధ్యక్షులు గడ్డం శ్రీనివాస్ తో, రాష్ట్ర నాయకులు డాక్టర్ మురళి గౌడ్ , రాష్ట్ర కార్యవర్గ సభ్యులు మరియు రఘువీరారెడ్డి, జిల్లా ప్రధాన కార్యదర్శిలు %మీచీ% రెడ్డి %జష్ట్ర% శ్రీనివాస్ లు, జిల్లా ఉపాధ్యక్షులు తీగల శ్రీనివాస్ గౌడ్, జిల్లా కార్యదర్శి వెలుముల మహేశ్వరి ,మోర్చాల జిల్లా అధ్యక్షులు బైండ్ల సత్యనారాయణ, గడ్డం కాశి .సీనియర్ నాయకులు రాగి రాములు వివిధ మండలాల అధ్యక్షులు నాయిని ప్రసాద్, పోగుల రాజు, రంజిత్ రెడ్డి,ప్రభాకర్, బి రాములు, చంద్రశేఖర్, భాను మరియు నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు

# మెదక్ కలెక్టర్ ఉపాధ్యాయుడిగా మారిన వేళ

**వాస్తవ తెలంగాణ** న్యూస్ మెదక్ ప్రతినిధి ఆంజనేయులు: మెదక్ జిల్లా మండలం పాపన్నపేట కస్తూరిబా గాంధీ విద్యాలయం



అత్యుత్తమంగా తీర్చిదిద్దాలని, ఆరోగ్య కేంద్రంలో రోగులకు నాణ్యమైన వైద్య సేవలు అందించాలని కస్తూరిబా విద్యార్థినిలకు ఎలాంటి ఇబ్బందులు కలుగకుండా చూడాలని కలెక్టర్ రాహుల్ రాజ్ అధికారులను ఆదేశించారు. బుధవారం పాపన్నపేట మండల కేంద్రంలోని కస్తూరిబా గాంధీ బాలికల విద్యాలయాన్ని, ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని కలెక్టర్. ఆకస్మికంగా పరిశీలించారు.ఈ సందర్భంగా వసతి గృహాల్లో గదులను, స్టాక్ రూమ్ ను, వంటలను కలెక్టర్ పరిశీలించారు. స్వయంగా కలెక్టర్ పాఠాలు బోధించి విద్యార్థినుల సామర్థ్యాలను విద్యా బోధన, పరిశీలించారు సంతృప్తి వ్యక్తం చేశారు . విద్యాలయ పరిశుభ్రతకు తీసుకుంటున్న చర్యల గురుంచి అధికారులను అడిగి తెలుసుకున్నారు. ప్రభుత్వం కస్తూర్బా గాంధీ విద్యాలయ మరింత బలోపేతం చేస్తుందని విద్యార్థినులకు ఇబ్బందులు కలుగకుండా చూసుకోవాలని, వసతి గృహాల్లో ఏమైనా సమస్యలు ఉంటే తమ దృష్టికి తీసుకురావాలన్నారు.విద్యార్థులకు వడ్డించే ఆహారం కలుషితం కాకుండా చర్యలు తీసుకోవాలని, మంచినీటి ప్లాంట్లను ఎప్పటికప్పుడు శుభ్రపరుస్తూ రక్షిత మంచినీరు అందించాలన్నారు. సకాలంలో సిలబస్ను పూర్తిచేసి ప్రతి విద్యార్థి ఉత్తమ ఫలితాలు సాధించేలా కృషి చేయాలని కలెక్టర్ సూచించారు.

టాయిలెట్స్ ను పరిశీలించి వర్షాకాలం దృష్ట్యా సీజనల్ వ్యాధులు ప్రబలకుండా పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని సూచించారు. నాణ్యమైన మెనూ అందించాలన్నారు. అనంతరం ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని పరిశీలించి రోగులకు నాణ్యమైన వైద్య సేవలు అందించాలని సీజనల్ వ్యాధులు ప్రభల కుండా ముందస్తు చర్యలు తీసుకోవాలని, జ్వరమే కదా అని అశ్రద్ధ తగదు అన్నారు. రక్త నమూనాలను అందజేసి పరీక్షలు తెప్పించుకోవాలని అందుకు తగినట్లుగా వైద్యం పొందాలన్నారు. డాక్టర్ లు ప్రతి పేషంట్ కు కె షీట్ ను తప్పనిసరిగా నిర్వహించాలన్నారు. సిబ్బంది ప్రజలకు ఎల్లవేళలా అందుబాటులో ఉంటూ వైద్యం అందించాలని,ఎటువంటి ఫిర్యాదులు రాకుండా చూసుకోవాలన్నారు. సిబ్బంది హాజరు రిజిస్టర్ ను పరిశీలించారు. వార్డు ను సందర్శించి పేషంట్ లతో మాట్లాడారు. అధికారులు గ్రామాలలో పర్యటిస్తున్నారని పారిశుధ్యం మెరుగు కు చర్యలు తీసుకుంటున్నామన్నారు.ఈ కార్యక్రమంలో సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు

# జ్యోతిరావు పూలే విగ్రహానికి పూలమాల వేసిన కురుమ సంఘం యువ నాయకులు బీర్ల సురేష్

శంకర్పల్లి **వాస్తవ తెలంగాణ** న్యూస్:రంగారెడ్డి జిల్లా శంకర్ పల్లి పట్టణ కేంద్రంలోని జ్యోతిరావు పూలే విగ్రహానికి పూలమాల వేసిన కురుమ సంఘం యువ నాయకులు బీర్ల సురేష్ యాదవ్ ఈ సందర్భంగా గౌడ సంఘం నాయకులు పండిత్ రావు మాట్లాడుతూ బీసీ సంఘాల కొరకు పోరాడిన జ్యోతిరావు పూలే జయంతి ఏప్రిల్ 11 ను పురస్కరించుకొని ప్రతి నెల 11 తారీఖు రోజు ఒక్కొక్క కుల సంఘ నాయకులతో పూలమాల వేస్తూ ఈరోజు కురుమ సంఘం యువ నాయకులు బీర్ల సురేష్ యాదవ్ తో పూలమాల వేయించారు. ఈ కార్యక్రమంలో బీసీ సంఘాల నాయకులు తదితరులు పాల్గొన్నారు.



# మోకిల గ్రామ ప్రజల సమస్యలను తీర్చండి



**కలెక్టర్ కు ఫిర్యాదు చేసిన కాంగ్రెస్, బిఆర్ఎస్ నాయకులు**

శంకర్పల్లి **వాస్తవ తెలంగాణ** న్యూస్: మోకిల గ్రామ సమస్యలను తీర్చండని కాంగ్రెస్, బిఆర్ఎస్ నాయకులు బుధవారం కలెక్టర్ ను మర్యాదపూర్వకంగా కలిసి వినతి పత్రం అందజేశారు. అనంతరం నాయకులు మాట్లాడుతూ నాలాల దారిని కబ్జా చేసి అక్రమ కట్టడాలు కట్టారని, భారీ వర్షాల కారణంగా వర్షపు నీరు ఇళ్లలోకి చేరి గ్రామస్తులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. విడతల వారీగా గ్రామ సమస్యలను తీరుస్తానని కలెక్టర్ హామీ ఇచ్చినట్టు వారు పేర్కొన్నారు. ఫిర్యాదు చేసిన వారిలో బిఆర్ఎస్ పార్టీ మండల మైనార్టీ అధ్యక్షుడు ఫరీద్, కాంగ్రెస్ నాయకులు వాజిద్, సత్యం, శేఖర్, వెంకట్, అహ్మద్, షబ్బీర్, రషీద్, యాసిన్, ఖాజా బాషా, నజీర్ ఉన్నారు.

## బదిలీపై వెళ్లిన ఉపాధ్యాయుల జూలై నెల వేతనాలను వెంటనే మంజూరు చేయాలని టి.యు.టి .ఎఫ్ అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు జి. డేవిడ్, ఎండి. మునీర్ పాషాలు ప్రభుత్వానికి డిమాండ్ చేశారు

శంకర్పల్లి **వాస్తవ తెలంగాణ** న్యూస్:ఇటీవల బదిలీపై ఒక పాఠశాల నుండి ఇంకో పాఠశాలకు వెళ్లిన ఉపాధ్యాయులకు జూలై నెల వేతనాలు ఇప్పటి కూడా అందకపోవడం పట్ల అసహనం వ్యక్తం చేశారు. వేతనాల గురించి ఎస్ టి ఓ మరియు డి టి ఓ లకు సంప్రదించిన మా చేతుల్లో ఏమీ లేదు ఆర్థిక శాఖ అనుమతి మేరకే జీతాలు వారి వారి ఖాతాలను జమ అవుతాయని చెప్పడం చాలా ఆశ్చర్యానికి గురి చేస్తుందని. జీతాలు సకాలంలో అందకపోవడం చేత ఉపాధ్యాయులు తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ఇకనైనా ప్రభుత్వం ఇట్టి విషయంలో జోక్యం చేసుకోను బదిలీ ఉద్యోగులకు రావాల్సిన జూలై నెల వేతనాలు ఉద్యోగుల ఖాతాలను జమ అయ్యేవిధంగా చర్యలు తీసుకోవలని ప్రభుత్వాన్ని కోరారు. అదేవిధంగా పెండింగ్ లో ఉన్న డి ఎ లను వెంటనే మంజూరు చేయాలని. ఇటీవల రాష్ట్రంలో ఉన్నటువంటి వివిధ సంఘ నాయకులు ఉద్యోగ ఉపాధ్యాయుల ఒకరోజు మూలవేతనాన్ని వరద బాధితులు సహాయార్థం ముఖ్యమంత్రి నిధికి





ఇస్తున్నట్టు ప్రకటించి ఉదారతను చాటుకున్నట్టు ప్రభుత్వం కూడా ఉద్యోగులకు వచ్చే ఆర్థికపరమైన లబ్ధిలను కూడా సకాలంలో విడుదల చేసి ఉదారతను చాటుకుని నిజమైన ఫ్రెండ్లీ ప్రభుత్వం గా ఉండాలని కోరారు.


# ఉపాధ్యాయ సమస్యల పరిష్కారానికి పి ఆర్ టి యు టీఎస్ కృషి

శంకర్పల్లి **వాస్తవ తెలంగాణ** న్యూస్:పిఆర్టియు టీఎస్ జిల్లా అధ్యక్షులు



గోవర్ధన్ యాదవ్ ప్రధాన కార్యదర్శి సామల మహేందర్ రెడ్డి ఉపాధ్యాయుల సమస్యల పరిష్కారానికి కృషి చేస్తున్న సంఘం పిఆర్టియు సంఘమని జిల్లా అధ్యక్షులు గోవర్ధన్ యాదవ్ గారు తెలిపారు. పి ఆర్ టి యు చేవెళ్ల మండలం సర్వసభ్య సమావేశం సత్తయ్య గారి అధ్యక్షతన మల్కాపూర్ ఉన్నత పాఠశాలలో జరిగింది. ఈ సందర్భంగా రంగారెడ్డి జిల్లా శాఖ ప్రధాన కార్యదర్శి సామల మహేందర్ రెడ్డి గారు మాట్లాడుతూ పిఆర్టియు సంఘానికి ఉపాధ్యాయులు అండగా ఉండాలని ఉపాధ్యాయుల సమస్యల గురించి నిరంతరంగా పోరాటం చేసే సంఘం పిఆర్టి టి ఎస్ అని త్వరలోనే సర్వీస్ రూల్స్ ను తీసుకొస్తామని తెలిపారు ఈ సమావేశంలో పిఆర్టియుటిఎస్ చేవెళ్ల మండల శాఖ అధ్యక్షులుగా దయానందం, ప్రధాన కార్యదర్శిగా రాజశేఖర్, అసోసియేట్ అధ్యక్షులుగా జాన్సన్, మహిళా ఉపాధ్యక్షురాలుగా సంగీత, కార్యదర్శిగా శివకుమార్, మహిళా కార్యదర్శిగా అనిత, ఏకగ్రీవంగా ఎన్నుకోబడ్డారు.

# ఎలక్ట్రానిక్స్ రంగంలో అందుబాటులోకి రానున్న 60 లక్షల ఉద్యోగాలు : మోదీ



**వాస్తవ తెలంగాణ** న్యూస్ : దేశీయంగా పెద్దసంఖ్యలో చిప్స్ తయారీపై భారత్ ప్రస్తుతం దృష్టిసారించిందని ప్రధాని నరేంద్ర మోదీ అన్నారు. సెమీకండక్టర్ మ్యాన్యుఫ్యాక్చరింగ్ను ప్రోత్సహించేందుకు కేంద్ర ప్రభుత్వం పలు చర్యలు చేపడుతున్నదని చెప్పారు. గ్రేటర్ నోయిడాలో బుధవారం ఇండియా ఎక్స్పో మార్ట్లో సెమీకాన్ ఇండియా 2024 ప్రారంభ కార్యక్రమంలో మోదీ ప్రసంగించారు.సెమీకండక్టర్ మ్యాన్యుఫ్యాక్చరింగ్ను పెద్ద ఎత్తున ప్రోత్సహించేందుకు ప్రభుత్వం ప్రోత్సాహకాలతో బాసటగా నిలుస్తున్నదని చెప్పారు. భారత్ అనుసరిస్తున్న విధానాలతో భారత్లో లక్షన్నర కోట్లకు పైగా విలువైన పెట్టుబడులు వచ్చాయని తెలిపారు. ప్రస్తుతం దేశంలో ఎలక్ట్రానిక్ రంగ మార్కెట్ 150 బిలియన్ డాలర్లకు పైగా ఉందని, దీన్ని మరింత పెంచాలనేది తమ లక్ష్యమని ప్రధాని వివరించారు.ఈ దశాబ్దం చివరికి మన ఎలక్ట్రానిక్ రంగం 500 బిలియన్ డాలర్ల స్థాయికి ఎదగాలనే లక్ష్యం నిర్దేశించుకున్నామని తెలిపారు. దీంతో భారత యువత కోసం ఈ రంగం నుంచి ఏకంగా దాదాపు 60 లక్షల ఉద్యోగాలు అందుబాటులోకి వస్తాయని ప్రధాని నరేంద్ర మోదీ వెల్లడించారు. నైపుణ్యాలు సంతరించుకుంటే పెద్దసంఖ్యలో ఉపాధి అవకాశాలు మన యువతకు పుష్కలంగా లభిస్తాయని మోదీ వివరించారు.

# సీఎం రిలీఫ్ చెక్ అందచేసినా బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షుడు తెళ్ళ శ్రీధర్,నాయకులు.



కీసర మండల వాస్తవ తెలంగాణ న్యూస్ : మేడ్చల్ జిల్లా నాగారం మున్సిపాలిటీ వాస్తవ్యులు అన్నపురాజు నర్సిహ్మా కి హాస్పేటల్ ఖర్చుల నిమిత్తం కాంగ్రెస్ ప్రభుత్వం సీఎం రేవంత్ రెడ్డి రిలీఫ్ ఫండ్ చెక్ జారీచేయడం జరిగింది. బిఆర్ఎస్ పార్టి అధ్యక్షుడు తెల్ల శ్రీధర్, ప్రధాన కార్యదర్శి నిమ్మల శ్రీనివాస్, సీనియర్ నాయకులు జగన్మోహన్ రెడ్డి, ఉపాధ్యక్షులు శ్రీకాంత్ యాదవ్, కలసి లబ్ధి దారులు అన్నాపురాజు నర్సింగ్ రావు కూ అందజేయడం జరిగింది.

# సంగారెడ్డిలో సీఎం చిత్రపటానికి పాలాభిషేకం.



సంగారెడ్డి వాస్తవ తెలంగాణ న్యూస్ ప్రతినిధి టీ మాణిక్యం:సంగారెడ్డి జిల్లా పద్మశాలి సంఘం కార్యాలయంలో సీఎం రేవంత్ రెడ్డి చిత్రపటానికి బుధవారం పాలాభిషేకం నిర్వహించారు. ఆలోచించడం బాపూజీ పేరు పెట్టి నేతలను రుణమాఫీ చేయడం పట్ల అర్థం వ్యక్తం చేశారు. ఇప్పుడు జిల్లాలలో ఎవరు చేయలేని విధంగా సీఎం రేవంత్ రెడ్డి గారు చేయడం అభినందనీయమని వారు తెలిపారు. సీఎం రేవంత్ రెడ్డి చేసే పనిలో సత్తా ఉందని ఎవరు కూడా ఎదురుపడి ఆలోచన చేసుకోవాలని వారు తెలిపారు. కార్యక్రమంలో జిల్లా అధ్యక్షుడు వెంకట హరికిషన్, ప్రధాన కార్యదర్శి అశోక్, ప్రధాన కార్యదర్శి ఉపాధ్యక్షులు విశ్వనాథం జానకిరామ్ కార్యదర్శిలు యాదగిరి జనార్ధన్ పాల్గొన్నారు.

# నేర నియంత్రణ చర్యల కొరకు ఆటోలకు ప్రత్యేక నెంబర్లు : ఎస్.ఐ. శివానందం



తూప్రాన్ వాస్తవ తెలంగాణ న్యూస్ ప్రతినిధి నవీన్ : రహదారి ప్రమాదాలు, నేర నియంత్రణ నివారణకు తూప్రాన్ పోలీస్ స్టేషన్ మండలానికి చెందిన ఆటోలకు సిరియల్ నెంబర్ వేస్తున్నట్లు తూప్రాన్ ఎస్ఐ శివానందం తెలిపారు ఆయన విలేకరులతో మాట్లాడుతూ ఆటో నెంబర్ అనేది దూరం నుండి కనబడే విధంగా పెయింటర్ తో రేడియం కలర్ తో వేయిస్తున్నట్లు ఆయన తెలిపారు ఆటోలు అనుమతికి మించి ప్రయాణికులను ఎక్కించుకోవద్దని డ్రైవర్ కు సూచించారు, డ్రైవర్ కు డ్రైవింగ్, లైసెన్స్ ఆటోకు సంబంధించిన పత్రాలు ఉంచుకోవాలని డ్రైవర్లకు సూచించారు ఇతర ప్రాంతాల నుంచి వచ్చే ఆటోలు తూప్రాన్ నుండి ప్రయాణికులను తీసుకెళుండటంతో ట్రాఫిక్ ఇబ్బందులు ఏర్పడుతున్నాయని ఈ ఉద్దేశంతో మండలానికి చెందిన ఆటోలకు ప్రత్యేక నంబరు వేస్తున్నట్లు తెలిపారు , కార్యక్రమంలో పోలీస్ సిబ్బంది ఆటో డ్రైవర్లు పాల్గొన్నారు

# శ్రీ వరసిద్ధి వినాయక సేవా సంఘం వారి అన్న ప్రసాద వితరణ



శంకర్పల్లి వాస్తవ తెలంగాణ న్యూస్ :రంగారెడ్డి జిల్లా శంకర్పల్లి పట్టణ కేంద్రం లోని మార్కెట్ రోడ్ లో గల శ్రీ వరసిద్ధి వినాయక సేవా సంఘం వారు బుధవారం మధ్యాహ్నం అన్నదాన కార్యక్రమం శంకర్పల్లి కౌన్సిలర్ జూలకంటి శ్వేతా పాండురంగారెడ్డి చే నిర్వహించారు. ఈ సందర్భంగా వరసిద్ధి వినాయక సేవా సంఘం సభ్యులు మాట్లాడుతూ 41 సంవత్సరాల నుండి గణనాథుని కొలుస్తూ ప్రతి సంవత్సరం అన్నదాన కార్యక్రమం నిర్వహిస్తున్నామని ఈ సంవత్సరం కౌన్సిలర్ శ్వేతా పాండురంగారెడ్డి అన్నదాన కార్యక్రమం నిర్వహించడం జరిగింది వారికి వరసిద్ధి వినాయకుని దివ్య ఆశీస్సులు చేకూరాలని మన మనస్ఫూర్తిగా కోరుకుంటున్నామని వరసిద్ధి వినాయక సేవా సంఘం సభ్యులు అన్నారు.

# ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా చూడాలి ఎస్పీ రూపేస్.



సంగారెడ్డి వాస్తవ తెలంగాణ న్యూస్ ప్రతినిధి టీ మాణిక్యం: సంగారెడ్డి పట్టణంలో వినాయక నిమజ్జనంలో ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా పోలీసులు చర్యలు తీసుకోవాలని ఎస్పి రూపేష్ సూచించారు. కుంటలను చెరువులను నిమగ్నం చేస్తున్న అటువంటి సమయంలో గజ ఈతగాళ్లను సిద్ధంగా ఉంచుకోవాలని తెలిపారు. చెరువులు చాలా లోతుగా ఉండడం మూలంగా సంగారెడ్డి మహబూబ్ సాగర్ చెరువు లోతు ఉన్నందున గజ ఈతగాళ్ళు అవసరమని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో అదనబిఎస్పి సంజీవరావు పాల్గొన్నారు.

# ఘనంగా ప్రతిభ ఎకో పెండ్లి గణేశా నిమజ్జనం



జిన్నారం,వాస్తవ తెలంగాణ న్యూస్: మండల కేంద్రమైన జిన్నారంలో గల ప్రతిభ విద్యానికేతన్ హై స్కూల్లో ఏర్పాటుచేసిన ఎకో ఫ్రెండ్లీ గణేశా కు ప్రత్యేక పూజలు నిర్వహించి నిమజ్జన కార్యక్రమాన్ని భక్తిశ్రద్ధలతో సాంప్రదాయ బద్ధమైన రీతిలో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ప్రతిభ విద్యానికేతన్ హై స్కూల్ ప్రిన్సిపల్ సార శ్రీనివాస్ అధ్యాపక బృందం సునీల్ కుమార్ మానస, సౌందర్య శోభారాణి అరుణ శైలజ మమత విద్యార్థి బృందం పాల్గొన్నారు.

# అన్నదానా కార్యక్రమం లో పాల్గొన్నా బిఆర్ఎస్ సీనియర్ నాయకులు ఆంజనేయులు గౌడ్



కీసర మండల వాస్తవ తెలంగాణ న్యూస్ :మేడ్చల్ జిల్లా నాగారం మున్సిపాలిటీ బిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు గూడూరు ఆంజనేయులు గౌడ్ వినాయక మండపాలను దర్శించి అనంతరం అన్నదాన కార్యక్రమం లో పాల్గొన్నారు. అనంతరం పూజలో పాల్గొన్నా ఆంజనేయులు గౌడ్ కూ మధు గౌడ్ శాలువాతో సత్కరించి తీర్థ ప్రసాదాలు అందజేశారు.

# కాంగ్రెస్ కాంగ్రెస్ దాడిలో గాయపడ్డ కొత్తపల్లి సంతోష్ రెడ్డిని పరామర్శించిన హరీష్ రావు

బిఆర్ఎస్ పార్టీ మాజీ మంత్రి హరీష్ రావు కామెంట్స్.



1. ఖమ్మం జిల్లాలో వరద బాధితులను సాయం చేయడానికి వెళ్తే వరద బాధితులకు పరిరక్షించడానికి వెళ్తే కాంగ్రెస్ పార్టీ అడ్డుపడి కాలు కాలు ఫ్రాక్చర్ జరిగినది
2. దాడి చేసిన వారిని వదిలిపెట్టి పోలీస్ వారు మాపైననే కేసు పెట్టినారు ఇది ఎక్కడి న్యాయం
3. ఇది ప్రజా పాలన కాదు పోలీసుల పోలీసుల రాజ్యం నడుస్తుంది.
4. కాంగ్రెస్ పార్టీ వారు దీనికి త్వరలో మూల్యం చెల్లించుకుంటారు.
5. పోలీస్ రాజ్యం నడుస్తుంది ప్రతిపక్షాల నోరు నొక్కి ప్రతిపక్షాలపై కేసులు పెట్టే విధంగా కాంగ్రెస్ పరిపాలన జరుగుతుంది.
6. ఈ ప్రభుత్వం వైఖరి తెలంగాణ ప్రజలు గమనిస్తున్నారు

ఖమ్మం ఘటనలో గాయపడిన కొత్తపల్లి కొత్తపల్లి సంతోష్ రెడ్డి ఇంటికి వచ్చి పరామర్శించిన మాజీ మంత్రి సిద్దిపేట హరీష్ రావు,ఎమ్మెల్యే సునీత లక్ష్మారెడ్డి.

గుమ్మడిదల,వాస్తవ తెలంగాణ న్యూస్ :ఖమ్మం జిల్లా వరద బాధితులను పరామర్శించడానికి వెళ్లిన మాజీ మంత్రి సిద్దిపేట ఎమ్మెల్యే తన్నీరు హరీష్ రావు తిరుగు ప్రయాణంలో కాంగ్రెస్ గుండాలు తన కాన్వాయ్ పై దాడికి పాల్పడ్డారని అట్టి దాడిలో తన ఆత్మీయుడు గుమ్మడిదల మండల పరిధిలోని కొత్తపల్లి గ్రామానికి చెందిన తమ్ముడు యావన్నగారి సంతోష్ రెడ్డి కాలు విరిగి గాయాలకు గురైన విషయం విధితమే ఆసుపత్రి నుండి డిశ్చార్జ్ ఐ తను ఇంటికి రావడంతో తనను పరామర్శించడానికి నర్సాపూర్ ఎమ్మెల్యే సునీత లక్ష్మారెడ్డి తో పాటు తన్నీరు హరీష్ రావు వచ్చి క్షేమ సమాచారాన్ని తెలుసుకున్నారు తాను ఎక్కడ కూడా నిరాశ చెందకుండా ధైర్యంగా ఉండి తన ఆరోగ్యాన్ని జాగ్రత్తగా చూసుకోవాలని కుటుంబ సభ్యులతో



తెలిపారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ గుండాలకు దాడి చేశారు కాంగ్రెస్ ప్రభుత్వంలో పేరుకు ప్రజా పాలన కాని ప్రజాస్వామ్యం కూని అయిపోయిందని వరద బాధితులకు సహాయం చేయడానికి వెళితే కాంగ్రెస్ గుండాలు దాడి చేసి తన తమ్ముణ్ణి కాలు ఫ్యాక్చర్ చేయడం జరిగిందని అన్నారు గమ్మతేందంటే తిరిగి బిఆర్ఎస్ పార్టీ నాయకులపై కేసులు నమోదు చేయడం విడ్డూరమన్నారు కాంగ్రెస్ ప్రజా పాలన కాదు న్యాయం ధర్మని కూని చేస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు ప్రతిపక్షాన్ని అణిచివేస్తూ ప్రజాస్వామ్యాన్ని ఖూనీ చేస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు కేవలం పోలీసు రాజ్యాన్ని నడిపిస్తున్నారని అన్నారు ప్రజాస్వామ్యాన్ని అణిచివేస్తూ పట్టపగలే ఖూనీ చేస్తున్నారని కాంగ్రెస్ పార్టీ అధికారం ఉందని బిఆర్ఎస్ నాయకులపై దాడులు చేయడం సబబు కాదని ఖమ్మం ప్రజలు వాస్తవాలు చూశారని సమయం వచ్చినప్పుడు కాంగ్రెస్ పార్టీకి తగిన గుణపాఠం చెప్తారని అన్నారు కార్యక్రమంలో పటాన్చెరువు నియోజకవర్గ బిఆర్ఎస్ నాయకులు చిమ్ముల గోవర్ధన్ రెడ్డి, కొలను బాల్ రెడ్డి, జి వెంకటేశం గౌడ్, మల్లేష్ గౌడ్, అభిశెట్టి రాజశేఖర్, ఆలేటి శ్రీనివాస్ రెడ్డి, నాయికోటి రాజేష్, మెట్టు కుమార్ యాదవ్, ఆదర్శ రెడ్డి, నర్సాపూర్ నియోజకవర్గ నాయకులు మెదక్ జిల్లా మాజీ గ్రంథాలయ సంస్థ చైర్మన్ డి చంద్ర గౌడ్, మాజీ ఎంపీపీ హరికృష్ణ, మన్సురి, వెంకట్ రెడ్డి, తూప్రాన్ మాజీ మున్సిపల్ చైర్మన్ రవీందర్ గౌడ్, సంతోష్ రెడ్డి, యాదవ్ గౌడ్, శ్రీశైలం యాదవ్, అశోక్ రెడ్డి,బిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు ముఖ్య కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# గణేష్ ఉత్సవ కమిటీ ఆధ్వర్యంలో మహేశ్వరి అపార్ట్మెంట్ ప్రెసిడెంట్ రవిందర్ ముదిరాజ్



## బి ఆర్ టి యు జిల్లా అధ్యక్షుడు సంబు ప్రభాకర్

మేడ్చల్ వాస్తవ తెలంగాణ న్యూస్: మేడ్చల్ మహేశ్వరి అపార్ట్మెంట్ ప్రెసిడెంట్ రవీందర్ ముదిరాజ్ ఆధ్వర్యంలో గణేష్ ఉత్సవ సమితి కమిటీ సభ్యులు వారి వారి అభిప్రాయాలు తెలిపారు. బి ఆర్ టి యు జిల్లా అధ్యక్షుడు సంబు ప్రభాకర్, ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు, సాల్వతో సత్కరించారు. రవీందర్, శ్రీకాంత్, తదితరులు పాల్గొన్నారు.

# విశాఖకు మరో వందేభారత్.

ఏపీలో వరుసగా వందేభారత్ రైళ్లు పట్టాలెక్కనున్నాయి. ఇప్పటికే సికింద్రాబాద్-విశాఖపట్నం మధ్య రెండు, విజయవాడ-చెన్నై, సికింద్రాబాద్-తిరుపతి రూట్లలో మొత్తంగా నాలుగు ట్రైన్స్ తిరుగుతుండగా.. ఇప్పుడు మరో వందేభారత్ రైలు ఏ ఎ ీ ల ో వ ట్టా లె క్కనుం ద ని స వ ూ చా ర ం. విశాఖపట్నం నుంచి ఒడిశాలోని దుర్గ్‌కు ఈ వందేభారత్ రైలు పరుగులు పెట్టనుందట.



ఇప్పటికే విశాఖ నుంచి రెండు వందేభారత్ రైళ్లు నడుస్తున్నాయి. దీంతో కలిపి ఆ సంఖ్య మూడుకు చేరనుంది. వాల్తేరు డివిజన్ నుంచి దీనిపై ఎలాంటి అధికారిక ప్రకటన రానప్పటికీ.. దుర్గ్-విశాఖపట్నం-దుర్గ్ మధ్య వందేభారత్ రైలు నడిపేందుకు మాత్రమే ఒడిశా ప్రభుత్వం చర్యలు చేపట్టినట్టు తెలిసింది.ఇది చదవండి: %వా% అక్షరంతో పేరు మొదలయ్యే వ్యక్తుల వ్యక్తిత్వం ఎలాంటిదో తెల్సా? రొమాన్స్‌లో రెచ్చిపోతారట దుర్గ్-విశాఖపట్నం(20829) వందేభారత్ ఎక్స్‌ప్రెస్ ఉదయం 6 గంటలకు దుర్గ్‌లో బయల్దేరి మధ్యాహ్నం 1.55 గంటలకు వైజాగ్ చేరుకుంటుంది. తిరుగు ప్రయాణంలో విశాఖపట్నం-దుర్గ్(20830) వందేభారత్ రైలు మధ్యాహ్నం 2.50 గంటలకు బయల్దేరి రాత్రి 10.50 గంటలకు దుర్గ్‌కు వెళుతుందని తెలుస్తోంది. మరోవైపు విజయవాడ నుంచి బెంగళూరు మధ్య వందేభారత్ రైలు నడిపే అంశంపై కేంద్ర రైల్వేశాఖ సమీక్ష జరుపుతోందని సమాచారం. ఇక ఇప్పటికే సికింద్రాబాద్-యశ్వంత్‌పూర్ మధ్య వందేభారత్ పరుగులు పెడుతోన్న విషయం తెలిసిందే. అటు సికింద్రాబాద్-పూణే మధ్య వందేభారత్ స్లీపర్ రైలు ప్రారంభించాలనే నిర్ణయం తీసుకున్నట్లు రైల్వే శాఖ వెల్లడించింది. దీంతో తెలుగు రాష్ట్రాల్లో వందేభారత్ రైళ్లకు ప్రజాదరణ విపరీతంగా పెరిగిందని చెప్పాలి.

Editor, printer, published Owned by CHINTHALA RAMAKRISHNA Gummadidala (M&V) SANGAREDDY DIST TELANGANA State 502313 ph 8499902850/RNI NO:TELTEL/2022/81794